

ప్రాజెక్టుల నీటిమట్టం

ప్రాజెక్టు	పూర్తిస్థాయి	ప్రస్తుతం	ఇన్‌ఫ్లో	అవుట్‌ఫ్లో
	నీటి మట్టం (అడుగులు)		(క్యూసెక్కులు)	
సాగర్ (టీఎంసీలు)	590 (312.0450)	586.90 (304.9865)	1,44,694	1,44,694
మూసీ (టీఎంసీలు)	645 (4.46)	642.20 (3.66)	15,109	15,109
పులిచింతల (టీఎంసీలు)	175 (45.77)	171.750 (40.8658)	1,54,131	1,48,464

చికెన్ ధరలు | లైవ్: రూ.135 | డ్రెస్: రూ.200 | స్కిన్‌లెస్: రూ.230

ఉత్తమ పట్టణంగా తీర్చిదిద్దుతా

మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



వంతెన పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి కోమటిరెడ్డి

నల్లగొండ టౌన్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): నల్లగొండ పట్టణాన్ని ఉత్తమ పట్టణంగా తీర్చిదిద్దుతామని రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. పట్టణంలో రద్దీగా ఉండే రోడ్లపై పాదాచారుల వంతెన ఏర్పాటు చేయడం అందరికీ ఎంతో మేలు చేస్తుందని అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని దేవరకొండ రోడ్‌లో సెయింట్ అల్ఫోన్సస్ పాఠశాల వద్ద రూ.8కోట్ల వ్యయంతో నిర్మించనున్న పాదాచారుల వంతెన పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, సెంట్ ఆల్ఫోన్సస్ పాఠశాల వద్ద రహదారి ప్రతీరోజు విద్యార్థులతో రద్దీగా ఉంటుందని, ఇక్కడ రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు ఫుట్ ఓవర్ వంతెనను నిర్మిస్తున్నట్లు తెలిపారు. పట్టణంలో రహదారులతో పాటు, మురుగు కాల్వలు, సీసీ రోడ్లు వంటివి నిర్మిస్తున్నామని, పట్టణాన్ని ఉత్తమ పట్టణంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.

పాదాచారుల వంతెన వల్ల ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఉండడమే గాక, ప్రమాదాలను నివారించవచ్చన్నా రు. పాఠశాల యాజమాన్యం విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలని కోరారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, పాఠశాల ప్రారంభ, ముగింపు సమయంలో ఎక్కువ సందడి ఉంటుందని, వంతెన నిర్మాణంతో ప్రమాదాలు తగ్గుతాయన్నారు. అయితే విద్యార్థులు రోడ్డును దాటేందుకు ప్రయత్నించవద్దన్నారు. పిల్లలకు రోడ్డు భద్రతపై తల్లిదండ్రులు అవగాహన కల్పించాలన్నారు. ఎస్పీ శరత్‌చంద్ర పవార్ మాట్లాడుతూ, నిత్యం 1,000 మంది పిల్లలు వరకు ఈ రోడ్డును దాటడం వంటివి చేస్తున్నారని, ఇది ఎంతో ప్రమాదకరమని గుర్తించి పాదాచారుల వంతెన మంజూరు చేయడం సంతోషమన్నారు. పాదాచారుల వంతెన విద్యార్థుల కేగాక రోడ్డును దాటి వెళ్లే వారికి, ప్రమాదాలు నివారించేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మాజీ కౌన్సిలర్ జూలకంటి శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న మంత్రి

నల్లగొండను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం



జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందనం చేస్తున్న మంత్రి కోమటిరెడ్డి



- బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌పై కంకణం కట్టుకున్నాం
- ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేస్తున్నాం
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి
- ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం

గత ప్రభుత్వ పదేళ్ల నిర్లక్ష్యాన్ని సరిదిద్ది నల్లగొండను బంగారుకొండగా మార్చాలనే సంకల్పంతో తనతో పాటు ఎమ్మెల్యేలు, అధికారులు, ఇతర ప్రజాప్రతినిధులంతా సమష్టిగా కృషి చేస్తున్నారని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవంలో ఆయన పాల్గొన్నారు. తొలుత మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి సందేశాన్ని వినిపించారు.

- (ఆంధ్రజ్యోతి,నల్లగొండ)

దశాబ్దాల తెలంగాణ బిడ్డల ఆకాంక్షలను, మన పోరాటాన్ని అర్థం చేసుకొని సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారన్నారు. ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లోనే అభయహస్తం హామీలను ఒక్కొక్కటిగా అమలు చేయడం ప్రారంభించామన్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్ ఇచ్చేందుకు కంకణంకట్టుకొని అమలు చేశామని, దేశంలో బీసీలకు న్యాయమైన వాటా కోసం మార్గం చూపెట్టిన రాష్ట్రంగా తెలంగాణను నిలుపుతామన్నారు. ప్రభుత్వం మహాలక్ష్మీ పథకాన్ని అమలు చేసి ఆడపడుచులు, ట్రాన్స్‌జెండర్లకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం అమలు చేస్తోందన్నారు.

▸ పేదలకు కార్పొరేట్ వైద్యం అందించాలనే లక్ష్యంతో నాడు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని మరింత పకడ్బందీగా అమలు చేస్తున్నామని, రూ.10లక్షల వరకు పరిమితిని పెంచామన్నారు. ఈ పథకం వల్ల జిల్లాలో 32,211మంది పేదలకు చికిత్సలు అందించామన్నారు. అందుకు ప్రభుత్వం 105 కోట్లకు పైగా ఖర్చు చేసిందన్నారు.

▸ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని పకడ్బందీగా అమలు చేస్తున్నామని, ఏడాదికి నియోజకవర్గానికి 3,500 గృహాల చొప్పున మొత్తం 19,526 ఇళ్లను నిర్మించతలపెట్టామన్నారు. ఇప్పటి వరకు 4,300 ఇళ్ల నిర్మాణాలు పలు దశల్లో ఉన్నాయని, ఇప్పటి వరకు రూ.28.20కోట్లను లబ్ధిదారుల ఖాతాలో జమ చేశామన్నారు. ▸ మహాలక్ష్మి పథకం కింద కేవలం రూ.500కే వంటగ్యాస్ సరఫరా చేసే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తోందని, ఇప్పటి వరకు 2,51,615మంది వినియోగదారులకు 10.896లక్షల గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేశామన్నారు.

▸ జిల్లాలో ఇప్పటి వరకు 65,276 కొత్త రేషన్‌కార్డులను మంజూరు చేశామని, అదనంగా 82,364 యూనిట్లను కొత్తగా చేర్చామన్నారు. గృహజ్యోతి పథకం కింద 200లోపు యూనిట్ల విద్యుత్‌ను ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తోందన్నారు....

- మిగతా 8వ పేజీలో...

ఆస్తులు, ప్రశంసాపత్రాల పంపిణీ

(ఆంధ్రజ్యోతి, నల్లగొండ టౌన్): పరేడ్ గ్రౌండ్‌లో జాతీయ పతాక ఆవిష్కరణ అనంతరం స్వాతంత్ర్య సమరయోధులను మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సన్మానించారు. ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. డీఆర్డీవో ద్వారా స్త్రీనిధి కింద రూ.349కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలను మహిళా సంఘాలకు పంపిణీచేశారు. ఇందిరమ్మ గృహ లబ్ధిదారులకు రూ.3.80కోట్ల చెక్కును అందజేశారు. పరిశ్రమలశాఖ కింద టీప్రైడ్ ద్వారా నలుగురికి రూ.1.48కోట్ల చెక్కును, మెప్మా కింద రూ.12.98కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలను అందజేశారు. పలు శాఖలు ఏర్పాటుచేసిన 12 స్టాళ్లను పరిశీలించారు. శకటాలు, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలను మంత్రి వీక్షించారు. వేడుకల్లో ఎంపీ కుందూరు రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్సీలు శంకర్‌నాయక్, నెల్లికంటి సత్యం, ఎమ్మెల్యేలు వేముల వీరేశం, బత్తుల లక్ష్మారెడ్డి, గ్రంథాలయ సంస్థ జిల్లా అధ్యక్షుడు ఎంఏ.హఫీజ్‌ఖాన్, కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్‌చంద్ర పవార్, అదనపు కలెక్టర్ జే.శ్రీనివాస్, అదనపు ఎస్పీ రమేష్, ఏఎస్పీ మౌనిక, తదితరులు పాల్గొన్నారు.

ఒక్కరికీ దక్కని గౌరవం!

- 844మంది పంచాయతీ కార్యదర్శుల్లో ఒక్కరికీ లభించని ప్రశంసాపత్రం
- 10 మందికిపైగా కార్యదర్శులను సిఫార్సు చేసినా చివరలో తొలగింపు
- తప్పుడు అటెండెన్స్ వివాదం, కలెక్టరేట్ వద్ద ధర్నాలే కారణమా?
- కీలక బాధ్యతల్లో ఉన్న కార్యదర్శుల పనితీరుపై ఉన్నతాధికారుల అసంతృప్తి

నల్లగొండ, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): ప్రభుత్వ శాఖల్లో ఉత్తమ పనితీరు కనబరచిన ఉద్యోగులకు ఏటా స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రశంసాపత్రాలు అందజేస్తుంటారు. దీన్ని ఉద్యోగులు, సిబ్బంది గౌరవంగా భావిస్తుంటారు. అయితే ఈసారి జిల్లాలో పంచాయతీ కార్యదర్శులు ఈ గౌరవానికి దూరమయ్యారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవంలో నాలుగో తరగతి ఉద్యోగుల నుంచి అధికారుల వరకు ప్రశంసాపత్రాలు అందుకోగా, జిల్లాలో కనీసం ఒక్కరికి కూడా ఈ ప్రశంసాపత్రం దక్కకపోవడంపై కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఉద్యోగ నిర్వహణలో పొరపాట్లు దొర్లుతుంటాయని, ఆ నెపంతో మొత్తం వ్యవస్థనే అగౌరవపరిచేలా ప్రశంసాపత్రాలకు దూరంపెట్టడం ఎంతవరకు భావ్యమని కార్యదర్శులు పేర్కొంటున్నారు. ఇటీవల పంచాయతీ కార్యదర్శుల విధి నిర్వహణలో జరిగిన వరుస ఘటనల ప్రభావంతోనే వారిని ప్రశంసాపత్రాలకు దూరంపెట్టినట్టు ఉద్యోగ వర్గాల్లో చర్చ సాగుతోంది. ఉద్యోగులపై పెద్దమనసుతో వ్యవహరించాల్సిన అధికారులు ఇలా కఠిన నిర్ణయాలు తీసుకోవడం బాధ కలిగిస్తోందని పంచాయతీ కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలోని మూడు పంచాయతీరాజ్ డివిజన్ల నుంచి 10మందికిపైగా కార్యదర్శులకు ప్రశంసాపత్రాలు ఇవ్వాలని సిఫార్సు చేసినా, చివరికి ఖరారు చేసిన జాబితాలో ఒక్కరి పేరు కూడా కనిపించకపోవడంతో కార్యదర్శులు ఖంగుతిన్నారు.



కలెక్టరేట్ ఎదుట ఆందోళన నిర్వహిస్తున్న పంచాయతీ కార్యదర్శులు (ఫైల్)

తప్పుడు అటెండెన్స్, కలెక్టరేట్ వద్ద ధర్నానే కారణమా

పంచాయతీ కార్యదర్శులకు ఒక్కరికి సైతం ప్రశంసాపత్రం ఇవ్వకపోవడానికి వారి పనితీరుపై, కార్యాచరణలపై కలెక్టర్ ఇలా త్రిపాఠికి ఉన్న అసంతృప్తే కారణమని ఉద్యోగవర్గాల్లో చర్చ సాగుతోంది. ప్రధానంగా ఫేస్ రికగ్నైజేషన్ యాప్, ఇటీవల జరిగిన ధర్నానే కారణమని భావిస్తున్నారు. డిండి మండలంలో ఒక పంచాయతీ కార్యదర్శి ఇందిరమ్మ ఇంటికి అనర్హులను ఎంపికచేశారనే కారణంతో ఆయన్ను కలెక్టర్ సస్పెండ్ చేశారు. ఈ సస్పెన్షన్‌ను ఖండిస్తూ కార్యదర్శుల సంఘం ఆధ్వర్యంలో జూలై 26న కలెక్టరేట్ వద్ద పంచాయతీ కార్యదర్శులు ధర్నా నిర్వహించారు. ఈ ఘటనతో తప్పు చేసిన అధికారులపై చర్యలు తీసుకుంటే ధర్నాలు చేయడమేంటనే అసహనం ఉన్నతాధికారులకు కలిగిందని అంతా భావిస్తున్నారు. అయితే ఇందిరమ్మ ఇళ్ల జాబితాల తయారీలో పంచాయతీ కార్యదర్శుల పాత్ర ఏమీ ఉండదని, క్షేత్రస్థాయి ఇందిరమ్మ కమిటీలు నిర్ణయించిన వారిని, ఎమ్మెల్యేలు, లేదా వారి అనుచరుల ద్వారా వచ్చిన జాబితాల్లో పేర్లను ఎంపికచేయకపోతే వారినుంచి ఒత్తిళ్లుంటాయని, ఇలాంటి పరిస్థితుల్లో ఏ పంచాయతీ కార్యదర్శి కూడా సొంతంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను ఎంపికచేసే సాహసం ఎలా చేయగలరని కార్యదర్శులు ప్రశ్నిస్తున్నారు. ఉద్యోగులకు ఇబ్బందులు, సమస్యలు ఉన్నప్పుడు ధర్నాలు చేయడమనేది ప్రజాస్వామిక నిరసన కార్యక్రమంగా చూడాలే తప్ప ఉన్నతాధికారులను ధిక్కరించినట్లు భావించకూడదని కార్యదర్శుల, ఉద్యోగులు అభిప్రాయపడుతున్నారు. దీంతో పాటు పంచాయతీ కార్యదర్శుల హాజరు కోసం ప్రవేశపెట్టిన ఫేస్‌రికగ్నైజేషన్‌యాప్ అమలులో లోపాలు కూడా వారిపై ఉన్నతాధికారులు సీరియస్‌గా వ్యవహరించడానికి కారణంగా తెలుస్తోంది. ఈ యాప్ ద్వారా కొందరు పంచాయతీ కార్యదర్శులు హాజరుకాకపోయినా, మల్టీ పర్పస్ వర్కర్ల ద్వారా, పాతఫొటోలను అప్‌లోడ్ చేయడం ద్వారా హాజరు నమోదు చేస్తున్నారనే..

- మిగతా 8వ పేజీలో...

సహకార వ్యవస్థను బలోపేతం చేస్తాం

డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి



సీఎం, మంత్రుల చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి

నల్లగొండ, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం మరోసారి పీఏసీఎస్‌లు, డీసీసీబీ పాలకవర్గాలకు పదవీ కాలాన్ని ఆరు నెలలు పొడగిస్తూ ఉత్తర్వులు జారీ చేసినందున, సహకార వ్యవస్థను మరింత బలోపేతం చేస్తామని డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని డీసీసీబీ బ్యాంకు వద్ద ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రుల చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాలకవర్గం గడువును మరోసారి పెంచినందుకు సీఎం రేవంత్‌రెడ్డికి, మంత్రులు తుమ్మల నాగేశ్వర్‌రావు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. రైతుల సంక్షేమం కోసం తమ పాలకవర్గం కృషి చేస్తోందని తెలిపారు. కార్యక్రమంలో డీసీసీబీ వైస్ చైర్మన్ ఏసిరెడ్డి దయాకర్‌రెడ్డి, డైరెక్టర్లు పాశం సంపత్ రెడ్డి, గుడిపాటి సైదులు, కొండ సైదయ్య, ధనావత్ జయరాం, బంటు శ్రీనివాస్, కందనబోయిన వీరస్వామి, గొల్లగూడ పీఏసీఎస్ చైర్మన్ అలకుంట్ల నాగరత్నం రాజు, తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి

ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం



జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందనం చేస్తున్న ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

నల్లగొండ రూరల్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): లౌకిక ప్రజాస్వామ్య దేశంలో అధికారంలో ఉన్న మోదీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసే కుట్రలు చేస్తోందని, రాజ్యాంగాన్ని కాపాడుకునేందుకు మరో పోరాటం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని మగ్దుమ్ భవన్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. కమ్యూనిస్టులు, ప్రజాసామికవాదులు, లౌకికవాదులు, ఏకమై రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. 79 ఏళ్ల స్వాతంత్ర్య దేశంలో నేటికీ పేద ప్రజలకు స్వాతంత్ర్య ఫలాలు అందక, అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నాడు పొరాయి పాలన నుంచి విముక్తి కోసం సీపీఐ వీరోచిత పోరాటాలు చేసిందని గుర్తుచేశారు. నేడు రాజకీయంగా, ఆర్థికంగా జరుగుతున్న దోపిడీ నుంచి ప్రజలకు విముక్తి జరగాలన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి జరిగేలా ప్రభుత్వానికి, ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరేలా సీపీఐ అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి, లోడింగి శ్రవణ్‌కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యుడు పబ్బు వీరస్వామి, పట్టణ కార్యదర్శి కేఎస్.రెడ్డి, శాంతి సంఘం జిల్లా కార్యదర్శి యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ఎంపీ రఘువీర్‌రెడ్డి



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీ రఘువీర్‌రెడ్డి

మిర్యాలగూడ, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, ప్రజాపాలనను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని ఎంపీ కుందుకూరు రఘువీర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం సబ్‌కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన జర్నలిస్టులకు ఇళ్లపట్టాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంకర్‌నాయక్, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, సబ్‌కలెక్టర్ నారాయణ్ అమిత్, డీఎస్పీ రాజశేఖర్‌రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం పలు సంక్షేమ పథకాల ద్వారా పేదలను ఆదుకుంటోందని అన్నారు. సన్నబియ్యం పథకం పేదల కడుపు నింపుతోందని అన్నారు. మిర్యాలగూడ అభివృద్ధికి ఎమ్మెల్యే బీఎల్ఆర్, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్ చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. ఎమ్మెల్సీ శంకర్‌నాయక్ మాట్లాడుతూ, పేదల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. అన్ని సంక్షేమ పథకాలను చివరి లబ్ధిదారుడికి చేర్చడమే తమ కర్తవ్యమన్నారు. సబ్‌కలెక్టర్ నారాయణ్ అమిత్ మాట్లాడుతూ, తాను సబ్‌కలెక్టర్‌గా చార్జ్ తీసుకున్న సమయంలో జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య పెండింగ్‌లో ఉందని ఆర్డీవో శ్రీనివాసరావు చెప్పారని అన్నారు. సంవత్సర కాలంలో సమస్యను పరిష్కరించి పట్టాల పంపిణీ చేయడం ఆనందంగా ఉందన్నారు. ఎమ్మెల్యే బీఎల్ఆర్ మాట్లాడుతూ, ఇచ్చిన హామీ ప్రకారం అధికారుల సహకారంతో జర్నలిస్టుల కల నెరవేర్చామన్నారు. ఇంకా అర్హులు ఉంటే మరోసారి పరిశీలించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. అదే విధంగా అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి కాలనీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో నాయకులు నూకల వేణుగోపాల్‌రెడ్డి, చిలుకూరి బాలు, దేశిడి శేఖర్‌రెడ్డి, గంధం రామకృష్ణ, గోదాల జానకిరాంరెడ్డి, తహసీల్దార్ సురేష్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

వేణుగోపాలస్వామి ఆలయంలో మాస కల్యాణం



నార్కట్‌పల్లిలో మాస కల్యాణంలో పాల్గొన్న భక్తులు

నార్కట్‌పల్లి, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని వారిజాల వేణుగోపాల స్వామి దేవాలయంలో శుక్రవారం మాస కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ అనువంశిక అర్చకుడు కారంపూడి కృష్ణమాచార్యుల యాజ్ఞికంలో నిర్వహించిన ఈ వేడుకను తిలకించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. అనంతరం సరసనగండ్ల భాస్కర్, సమత దంపతులు అన్నప్రసాద వితరణ చేశారు. వేడుకల్లో ఆలయ మాజీ చైర్మన్ సామ కొండల్‌రెడ్డి, ఐతరాజు రమేశ్, బండారు రమేశ్, పబ్బతి శేఖర్, దోసపాటి వేణు, రఘు, అమరవాది రాములు, దూదిమెట్ల స్రవంతి, సబిత, పద్మ, పాల్గొన్నారు.



నకిరేకల్‌లో వరలక్ష్మీ పూజల్లో పాల్గొన్న మహిళలు

కాళికామాత ఆలయంలో వరలక్ష్మీ పూజలు

(ఆంధ్రజ్యోతి, నకిరేకల్): శ్రావణ శుక్రవారం సందర్భంగా నకిరేకల్‌లోని స్వయంభు కాళికామాత దేవాలయంలో అమ్మవారికి వరలక్ష్మీ పూజ, కుంకుమ పూజలు నిర్వహించారు. మహిళలు, విశ్వహిందుపరిషత్‌కు చెందిన పలువురు పెద్ద సంఖ్యలో పూజల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో దేవాలయ వ్యవస్థాపక అధ్యక్షుడు బ్రహ్మదేవర రవిశంకర్, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు రేపాల సతీష్, పూజారి వేణుచార్యులు శంకర్, సతీష్, అమరేందర్, మన్మధరెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

ఎమ్మెల్యే బాలునాయక్



గంగా హారతిలో భాగంగా పూలు సమర్పిస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్

డిండి, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): రైతు సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. శుక్రవారం డిండి రిజర్వాయర్ వద్ద గంగా హారతి ఇచ్చి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతు కష్టానికి రుణమాఫీతో ప్రభుత్వం ఊరట ఇచ్చిందని అన్నారు. సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి బీడు భూములకు సాగునీరు అందించేందుకు ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉందన్నారు. అదేవిధంగా చందంపేట, నేరేడుగొమ్ము మండలాల్లోని చెరువులు, కుంటలు నింపేందుకు కామేపల్లి స్టేజీ వద్ద డిండి ప్రాజెక్టు మెయిన్‌కెనాల్ ఎస్కేపింగ్ రెగ్యులేటరీ ద్వారా ఎమ్మెల్యే బాలునాయక్ నీటిని విడుదల చేశారు. మండల కేంద్రంలో తీజ్ ఉత్సవంలో పాల్గొన్నారు. కార్యక్రమాల్లో తహసీల్దార్ శ్రీనివాస్‌గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొంతినేని వెంకటేశ్వరరావు, బాదమోని శ్రీనివాస్‌గౌడ్, మేకల కాశయ్య, వాయిల్ల నలయ్య, నాగేశ్వర్‌రావు, రాజేందర్‌రెడ్డి, బూషిపాక వెంకటయ్య, బుచ్చిరెడ్డి, వెంకటరమణ, రుక్మారెడ్డి, విజేందర్‌రెడ్డి, ఎంఏ.కలీం, వర్కింగ్ ఇన్‌స్పెక్టర్ కరుణాకర్, పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

(ఆంధ్రజ్యోతి, చందంపేట): డిండి రిజర్వాయర్ ఓవర్‌ఫ్లో అవుతున్నందున దిగువ ప్రాంతాలైన అచ్చంపేటపట్టి, నక్కలగండితండా, సర్కిల్‌తండాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆర్డీవో రమణారెడ్డి అన్నారు. శుక్రవారం నక్కలగండి రిజర్వాయర్ వద్ద డిండి వరద ప్రవాహాన్ని ఆయన పరిశీలించారు. ఆయన వెంట తహసీల్దార్ శ్రీధర్‌బాబు, ఉన్నారు.

కార్మికుల హక్కులను హరిస్తున్న ప్రభుత్వాలు



సమావేశంలో మాట్లాడుతున్న తుమ్మల వీరారెడ్డి

చిట్యాల, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హరించివేస్తున్నాయని సీఐటీయూ జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి విమర్శించారు. శుక్రవారం చిట్యాలలోని ఐడీయల్ కంపెనీ కార్మికుల జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం 8గంటల పని విధానానికి స్వస్తి చెప్పి 12గంటలు అమలులోకి తేస్తే, రాష్ట్ర ప్రభుత్వం 10గంటల పని విధానం అమలు చేస్తోందన్నారు. కార్మికులు వారి హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యవర్గసభ్యుడు జిట్ట నగేష్, నాయకులు నాగయ్య, నర్సింహ, వెంకటేశం, జంగయ్య, సత్తయ్య, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

వాహనాలు ఢీకొని వ్యక్తి మృతి

ఆత్మకూరు(ఎం), ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి) : యాదాద్రిభువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో గురువారం రాత్రి రెండు ద్విచక్రవాహనాలు ఢీకొన్న ఘటనలో ఓ వ్యక్తి మృతి చెందాడు. ఎస్‌హెచ్‌వో హనుమంతు శుక్రవారం తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కొరటికల్ గ్రామానికి చెందిన కట్టికోల ప్రభాకర్(50) కలప వ్యాపారం చేస్తుంటాడు. మండలకేంద్రంలో పనులు ముగించుకుని చిన్నం నర్సయ్యతో కలిసి మోపెడ్ ఇంటికి వెళ్తున్నాడు. అదే గ్రామానికి చెందిన చుంచు మహేష్ తన భార్యతో ద్విచక్రవాహనంపై మండల కేంద్రానికి వస్తున్నాడు. ఆత్మకూరు గ్రామశివారులో ప్రభాకర్ వాహనాన్ని ఢీకొట్టాడు. దీంతో కిందపడిన ప్రభాకర్‌కు తీవ్రగాయాలు కాగా నర్సయ్య స్వల్పంగా గాయపడ్డాడు. గ్రామస్థులు వారిని భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించగా ప్రభాకర్ అప్పటికే చనిపోయినట్లు వైద్యులు తెలిపారు. ప్రభాకర్ భార్య రేణుక శుక్రవారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌హెచ్‌వో హనుమంతు తెలిపారు.

విద్యుత్‌స్తంభం పైనుంచి పడి
యువకుడు మృతి


ఉదయ్‌కిరణ్(ఫైల్)

భువనగిరి టౌన్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి):యాదాద్రిభువనగిరి జిల్లాకేంద్రంలో విద్యుత్ స్తంభం పైనుంచి పడి యువకుడు మృతి చెందాడు. ఎస్ఐ లక్ష్మీనారాయణ తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని బాహర్‌పేటకు చెందిన కమ్మ ఉదయ్‌కిరణ్(24) గురువారం రాత్రి స్వాతంత్ర దినోత్సవ, బోనాల వేడుకల శుభాకాంక్షల ఫ్లెక్సీలను విద్యుత్ స్తంభానికి కడుతున్నాడు. విద్యుదాఘాతానికి గురై కింద పడటంతో గాయాలయ్యాయి. వెంటనే జిల్లా ఆస్పత్రికి తీసుకువెళ్లగా అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు తెలిపారు. ఉదయ్‌కిరణ్ తండ్రి వెంకటేష్ ఫిర్యాదుమేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ లక్ష్మీనారాయణ తెలిపారు.

గాంధీ దర్శనంతో ప్రశాంతత

నల్లగొండ జిల్లా చిట్యాల మండలంలో విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారిపై పెద్దకాపర్తి శివారులో నిర్మించిన గాంధీ గుడి అందరినీ ఆకర్షిస్తోంది. ఇక్కడి గర్భగుడిలోని గాంధీని దర్శించుకుని గొప్ప అనుభూతిని పొందుతున్నారు ఆయన భక్తులు. గాంధీని దైవ సమానంగా భావించి దేవాలయానికి వెళ్లినట్లుగానే ఈ గుడికి వచ్చి ప్రత్యేకంగా పూజలను చేయించుకుంటున్నారు. గుడిలో పొందే ప్రశాంతతే స్వాతంత్ర్య ఉద్యమాన్ని అహింసామార్గంలో నడిపిన మహాత్మాగాంధీ గుడిలోనూ తాము పొందామని భక్తులు పేర్కొంటున్నారు.

- (ఆంధ్రజ్యోతి-చిట్యాల రూరల్)



» గుడి మాదిరే అంటున్న ఆయన భక్తులు » ఆయన కూడా దైవంతో సమానమే » గాంధీ గుడికి పెరుగుతున్న భక్తులు



నిత్యం రద్దీగా ఉండే విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారిపై చిట్యాల మండలం పెద్దకాపర్తి శివారులో దేశానికి స్వాతంత్ర్యాన్ని సాధించి పెట్టిన గాంధీ గుడి ఉంది. ప్రశాంత వాతావరణంలో ఉన్న ఈ గుడిని నిత్యం ఈ రహదారి వెంట వెళ్లే ప్రయాణి ఆగి గాంధీని దర్శించుకుని, ఆయన్ను స్మరించుకుని వెళ్తుంటారు. వాతాంతంలో భక్తుల రద్దీ అధికంగా ఉంటుంది. స్వాతంత్ర్య దినోత్సవం, గాంధీజయంతి రోజున గాంధీని దర్శించుకునేందుకు గుడికి భక్తులు పెద్దసంఖ్యలో తరలివస్తుంటారు. అయితే దేవాలయ దర్శనం మానసిక ప్రశాంతతకు తోడు ఆధ్యాత్మిక చింతన ఎలా కలిగిస్తోందో అదేవిధంగా గాంధీని దర్శించుకున్నా అదే సంతృప్తి కలుగుతుందంటున్నారు భక్తులు. ఆహ్లాదకర వాతావరణంలో గర్భగుడిలో కొలువైన శాంతమూర్తి గాంధీని చూస్తూ ధ్యానం చేస్తూ శాంతి పొందుతున్నామని పేర్కొంటున్నారు. గాంధీ నామాన్ని స్మరించడం మధురానుభూతిని కలిగిస్తుందని భక్తులు చెబుతుంటారు. శాంతమూర్తి దర్శనం చెప్పలేని ఆనందాన్ని కలిగిస్తుందని శాశ్వతంగా గుర్తుండి పోతుందంటున్నారు.

గాంధీకి గుడి నిర్మించడం జీవితంలో మరువలేనిది



గాంధీ కూడా భగవంతుడే. ఎంతోమంది గాంధీలో దైవత్వాన్ని చూసే మహాత్మా అని సంబోధిస్తారు. గాంధీకి గుడి కట్టాలనే ఆలోచన రావడం ఎంతో ఆనందం కలిగించగా పూర్తయ్యాక గుడిని చూశాక సంతృప్తినిచ్చింది. గుడిని కట్టి ప్రారంభించాక గాంధీకి పూజలు ప్రారంభించడం చెప్పలేనిది. గాంధీ గుడి నిర్మాణం తన జీవితంలో మరువలేనిది. ఆత్మ సంతృప్తి కలిగింది.

- మోర శ్రీపాల్‌రెడ్డి, మహాత్మా చారిటబుల్ ట్రస్ట్ ట్రస్టీ

దైవంగా భావించే గాంధీని దర్శించుకుంటున్నాం



మహాత్మాగాంధీని దైవంగా భావించి ఈ రహదారి వెంట వెళ్లే సమయంలో దర్శించుకుంటున్నాం. తల్లిదండ్రుల తరువాత దైవంగా భావిస్తున్నాం. ఈ గుడిలో గాంధీ దర్శనం మనస్సుకు ప్రశాంతంగా ఉంటుంది. కోట్లాది మందిని అహింసామార్గంలో నడిపించి దేశానికి స్వాతంత్ర్యాన్ని సాధించడంతో మనం ప్రశాంతంగా ఉంటున్నాం. శాంతమూర్తి అయిన గాంధీ కూడా దైవమే. ఆయన్ను కొలవడం, స్మరించడం అదృష్టంగా భావించాలి.

- చిర్ర వెంకటేశ్వర్లు, తుమ్మవరం, చింతపాలెం మండలం, సూర్యాపేట జిల్లా.

మహాత్ముడి దర్శనాన్ని మరచిపోలేం



గాంధీ గురించి పుస్తకాల్లో చదవడంతో ఆయన గురించి తెలిసింది. ఒక్కడై స్వాతంత్ర్యం కోసం పోరాడేందుకు దేశ ప్రజలను కదిలించిన మహానుభావుడు అలాంటి గాంధీకి గుడి ఉండటం సంతోషం. ఆయన దర్శనాన్ని మరచిపోలేము. ఆయన మనమధ్య లేకున్నా కోట్లాది మంది ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారు. భావితరాలు గాంధీ చరిత్రను తప్పనిసరిగా తెలుసుకోవాలి.

- సంతోష్‌సాగర్, ఐటీఐ విద్యార్థి చిట్యాల.

భక్తితో గాంధీని దర్శించుకుంటున్న భక్తులు



జాతీయ రహదారి వెంట ప్రయాణించే వారు గాంధీని భక్తితో దర్శించుకుంటున్నారు. అన్ని దేవాలయాల్లో మాదిరే గుడికి వచ్చిన భక్తులకు కంకణధారణ చేసి వారి పేరిట అర్చన చేసి హారతిఇస్తున్నాం. డ్రైఫ్రూట్స్‌ను ప్రసాదంగా అందజేస్తాం. గాంధీ చరిత్రను భక్తులకు వివరిస్తాం. దర్శనం అనంతరం కాసేపు గుడి వద్దే కూర్చుని భక్తులు ధ్యానం చేస్తున్నారు. గాంధీ దర్శనంతో ఎంతో ప్రశాంతత ఏర్పడుతుందని భక్తులు ఆనందంతో చెబుతుంటారు. పుట్టినరోజు, పెళ్లిరోజు వేడుకలకు ప్రత్యేక పూజలను చేయించుకోవడంతో పాటు అన్నప్రసాద వితరణ చేయిస్తున్నారు.

- కూరెళ్ల నర్సింహచారి, గాంధీగుడి పురోహితుడు.

మద్యం మత్తులో యువకుల హల్‌చల్


రోడ్డుపై హల్‌చల్ చేస్తున్న యువకులు

తిప్పర్తి, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లా తిప్పర్తి మండలంలో మద్యం మత్తులో ఇద్దరు యువకులు హల్‌చల్ చేశారు.తిప్పలమ్మగూడెంలో ఓ కుటుంబంపై దాడి చేశారు. ఎస్ఐ శంకర్ తెలిపిన వివరాల ప్రకారం తిప్పర్తి మండలకేంద్రం సమీపంలోని తిప్పలమ్మగూడెంలో గురువారం త్రిపురసుందరీదేవి బోనాల ఉత్సవాలు జరిగాయి. అక్కడే సైదిబావిగూడెం గ్రామానికి చెందిన ఏశబోయిన మహేష్, దేవరకొండ రాకేష్‌లు మద్యం మత్తులో అదే గ్రామానికి చెందిన ఓ కుటుంబంపైకి దాడికి దిగారు. ఈ క్రమంలో స్థానికులు వారిని సముదాయించి పంపించారు. ఆ తర్వాత యువకులు అద్దంకి-నార్కట్‌పల్లి ప్రధానరహదారిపైకి చేరి నానాహంగామా చేశారు. ఆర్టీసీ బస్సుకు అడ్డుగా వెళ్లారు. మిర్యాలగూడ వైపు వెళ్తున్న మరో లారీ ముందు అద్దంపై ఓ యువకుడు ఫోన్ విసిరికొట్టాడు. ఈ తతంగాన్ని అక్కడ ఉన్నవారు వీడియో తీసి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు చేరుకొని యువకులను అదుపులోకి తీసుకున్నారు.

యువకుల దాడిపై ఫిర్యాదు

గంజాయి మత్తులో తమపై యువకులు దాడి చేశారని తిప్పలమ్మగూడెం గ్రామానికి చెందిన కుటుంబసభ్యులు ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ శంకర్ తెలిపారు. అయితే వారికి గంజాయి పరీక్షలు నిర్వహించగా గంజాయి తాగలేదని ఫలితాలు వచ్చినట్లు ఆయన తెలిపారు. గంజాయి ఎవరు తీసుకున్నా ఉపేక్షించేది లేదని ఎస్ఐ అన్నారు. మత్తులో హంగామా చేసిన ఇద్దరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

వీడని వరదగండం

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా చెరువులు, వాగులు, వంకలు అలుగులు పోస్తున్నాయి. రహదారులపైన ఉన్న కల్వర్టులపైకి వరద చేరి ఉధృతంగా ప్రవహిస్తుండటంతో రాకపోకలు నిలిచిపోయాయి. నల్లగొండ జిల్లా దేవరకొండ డివిజన్‌లో, సూర్యాపేట జిల్లా మఠంపల్లి, నేరేడుచర్ల, మోతె మండలాల్లో, యాదాద్రిభువనగిరి జిల్లాలో మూసీ పరివాహక ప్రాంతాల్లో రాకపోకలు నిలిచాయి. చాలాచోట్ల వరి పొలాల్లోకి నీరు చేరి పంట దెబ్బతింది. ఎగువన కురుస్తున్న వర్షాలకు బీబీనగర్, వలిగొండ మండలాల పరిధిలోని మూసీ పరివాహకంలో వరద ఉధృతి తగ్గలేదు.

● మూసీకి వరదతో పలుచోట్ల నిలిచిన రాకపోకలు ● సూర్యాపేట జిల్లాలో పంట నష్టం


బీబీనగర్ మండలం రుద్రవెల్లి -జూలూరు మధ్య లోలెవల్ బ్రిడ్జి పైనుంచి ఉధృతంగా ప్రవహిస్తున్న మూసీ

బీబీనగర్/ వలిగొండ, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): యాదాద్రిభువనగిరి జిల్లా బీబీనగర్ మండలంలోని మూసీలో వరద ఉధృతి కొనసాగుతూనే ఉంది. హైదరాబాద్ ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా రాజధాని నగరంలోని జలాశయాలకు వరద పోటెత్తుతుండడంతో అధికారులు ఉస్మాన్‌సాగర్, హిమాయత్ సాగర్, హుస్సేన్‌సాగర్ జలాశయాల నుంచి దిగువకు నీటి విడుదల చేస్తున్నారు. దీంతో ఐదు రోజులకు పైగా మూసీ నదికి వరద ప్రవాహం కొనసాగుతోంది. శుక్రవారం ఉదయం బీబీనగర్-భూదాన్‌పోచంపల్లి మండలంలో రుద్రవెల్లి-జూలూరు మధ్య ఉన్న లోలెవల్ బ్రిడ్జిపై నుంచి మూసీ ప్రవహిస్తోంది. దాంతో అధికారులు రాకపోకలను నిలిపివేశారు. యాదగిరిగుట్ట ఉప్పల్ డిపోలకు చెందిన ఆర్టీసీ బస్సులను ఇతర మార్గాల మీదుగా రాకపోకలు కొనసాగించారు. ఐదు రోజులుగా బీబీనగర్-పోచంపల్లి మండలాల పరిధిలోని 8 గ్రామాలకు రాకపోకలు స్తంభించాయి. పెద్దరావులపల్లి, బట్టుగూడెం, ఇటుమక్తానంతారం, పిలాయిపల్లి మీదుగా రాకపోకలు కొనసాగించారు.

● వలిగొండ మండలంలో మూసీ పరవళ్లు తొక్కుతుండటంతో సంగెం గ్రామ పరిధిలోని భీమలింగం వద్ద ఉన్న కల్వర్టు పైనుంచి వరద వెళ్తోంది. ఇప్పటివరకు రాకపోకలు నిలిపివేసిన అధికారులు శుక్రవారం సాయంత్రం నుంచి రాకపోకలను అనుమతించారు. ప్రొద్దటూరు నుంచి వర్కట్‌పల్లి గ్రామాల నడుమ మూసీ ప్రవహం తగ్గకపోవడంతో రాకపోకలను నిలిపివేశారు.

» వంతెన ఇలా.. ప్రయాణం ఎలా


యాదాద్రిభువనగిరి జిల్లా వలిగొండ సమీపంలో భువనగిరి-చిట్యాల ప్రధాన రహదారిపై మూసీ నదిపై ఉన్న వంతెన ఇది. వర్షాలకు రహదారిపై నీరు నిలిచి బీటీ రోడ్డు దెబ్బతిని గుంటలుపడ్డాయి. దీనిపై ప్రయాణం ఇబ్బందిగా మారింది.
(ఆంధ్రజ్యోతి-వలిగొండ)

మూసీ ప్రాజెక్టుకు కొనసాగుతున్న వరద



కేతేపల్లి: హైదరాబాద్‌తో పాటు ఎగువ పరివాహకంలో కురుస్తున్న భారీ వర్షాలకు మూసీ ప్రాజెక్టుకు వరద కొనసాగుతోంది. దీంతో 645 అడుగుల(4.46 టీఎంసీలు) పూర్తి స్థాయి నీటి సామర్థ్యం గల ప్రాజెక్టులో ప్రస్తుతం 643.40 అడుగులకు గరిష్ఠ స్థాయికి చేరడంతో ఈ నెల 6వ తేదీ నుంచి క్రస్ట్‌గేట్ల ద్వారా వరద నీటిని దిగువకు విడుదలు చేస్తున్నారు. ఈ క్రమంలో శుక్రవారం సాయంత్రానికి ఎగువ నుంచి వచ్చే ఇన్‌ఫ్లో 15109.84 క్యూసెక్కులుగా నమోదైంది. అధికారులు 3 అడుగుల మేర ఎత్తి ఉంచిన 2, 3, 4, 7, 8, 10 నెంబర్ క్రస్టు గేట్లకు తోడు 5, 6, 12 నెంబర్ల గేట్లను కూడా 2 అడుగుల మేర ఎత్తి మొత్తం 9 గేట్ల ద్వారా ఇన్‌ఫ్లోకు సమానంగా 15109.84 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఇదిలా ఉంటే ప్రస్తుత నీటి మట్టం 642.20 అడుగులు (3.66 టీఎంసీలు)గా ఉంది.

(ఆంధ్రజ్యోతి-కోదాడ)

సూర్యాపేట జిల్లాలోని కోదాడ, హుజూర్‌నగర్‌లో ఇటీవల కురిసిన వర్షాలకు తీవ్ర నష్టం వాటిల్లింది. రహదారులు దెబ్బతినడం, వాగులు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో రాకపోకలు నిలిచాయి. మఠంపల్లి, మోతె మండలాల్లో పొలాల్లోకి నీరు చేరి పంట నష్టం జరిగింది. నేరేడుచర్ల మండలంలో కల్వర్టు దెబ్బతిని రాకపోకలు నిలిచిపోయాయి. ఇదిలా ఉండగా కోదాడ పట్టణం వర్షం ప్రభావం నుంచి తేరుకుంటోంది శుక్రవారం వాతావరణం పొడిగా ఉండటంతో ముంపు కాలనీవాసులు సురక్షిత ప్రాంతాలను నుంచి ఇళ్లల్లోకి చేరుకుంటున్నారు. గురువారం కోదాడలో 108.8 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. దీంతో షిర్డీ, భవానీనగర్, నయానగర్, పెరికహాస్టల్ సమీపంలో, రామిరెడ్డిపాలెంతో పాటు పలు కాలనీల్లోకి భారీగా వరద చేరింది. ఆ నీరు దిగువకు వెళ్లేందుకు మునిసిపల్ సిబ్బంది చర్యలు చేపట్టారు. కోదాడ పెద్దచెరువు అలుగు తగ్గుముఖం పట్టటంతో కోదాడ, అనంతగిరి రహదారిపై రాకపోకలు ప్రారంభమయ్యాయి. మునిసిపల్, పోలీసు, రెవెన్యూ అధికారులు ముందస్తు చర్యలు చేపట్టడంతో ఆస్తి, ప్రాణ నష్టం జరగలేదు. నియోజకవర్గ పరిధిలో చెరువులు నిండుకుండలను తలపిస్తున్నాయి. కోదాడలో ఉత్తమ్‌పద్మావతినగర్, కొమరబండ, వాయిలసింగావరం, బాలాజీనగర్ నుంచి వచ్చే వరద నీరు తగ్గిందని మునిసిపల్ కమిషనర్ రమాదేవి తెలిపారు.


గంటవారిగూడెం వద్ద దెబ్బతిన్న వంతెన

మైనంపల్లి వాగు ప్రవహిస్తుండడంతో బుడ్డోనితండాకు నిలిచిన రాకపోకలు



ప్రతి ఏడాదీ ఇంతే...

● మైనంపల్లి వాగు అలుగుతో బుడ్డోనితండాకు నిలిచిపోయిన రాకపోకలు

దేవరకొండ, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లా దేవరకొండ డివిజన్‌లో భారీ వర్షాలకు డిండి, పెండ్లిపాకల, ఏఎమ్మార్పీ ప్రాజెక్టులు నిండాయి. వాగులు పొంగిపొర్లుతున్నాయి. దీంతో దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. కృష్ణాపరివాహక ప్రాంతమైన నేరేడుగొమ్ము మండలం వైజాగ్‌కాలనీ, పెద్దమునిగల్‌కు వరదనీరు పెరిగింది. దీంతో అంభభవాని ఎత్తిపోతల ప్రాజెక్టు పంపుహౌజ్ నీటితో మునిగిపోవడంతో పనులు నిలిచాయి. దేవరకొండ మండలం మైనంపల్లి, తాటికోలు, గొట్టిముక్కల వాగులు పారుతున్నాయి. మైనంపల్లి వాగు ప్రవహిస్తుండడంతో దేవరకొండ మండలం బుడ్డోనితండాకు రాకపోకలు నిలిచాయి. తండా నుంచి దేవరకొండకు చేరుకోవాలంటే చుట్టూ తిరగాల్సి వస్తోంది. గత ఏడాది రైతు నరియానాయక్ వాగు ప్రవహిస్తుండగా పొలానికి వెళుతూ నీటిలోపడి మృతి చెందాడు. వర్షాలతో ఇబ్బందులపై ఎమ్మెల్యే బాలునాయక్ ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో రమణారెడ్డితో కలిసి శుక్రవారం సమీక్ష నిర్వహించారు. బుడ్డోనితండాకు రోడ్డు, వంతెన నిర్మాణం చేపడతామన్నారు.

డిండి వరద ప్రవాహన్ని పరిశీలించిన ఆర్డీవో రమణారెడ్డి

చందంపేట : డిండి రిజర్వాయర్ ఓవర్‌ఫ్లో అవుతున్నందున దిగువ ప్రాంతాలైన అచ్చంపేటపట్టి, నక్కలగండితండా, సర్కిల్‌తండాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆర్డీవో రమణారెడ్డి కోరారు. శుక్రవారం నక్కలగండి రిజర్వాయర్ వద్ద డిండి వరద ప్రవాహన్ని పరిశీలించారు. ఆయన వెంట తహసీల్దార్ శ్రీధర్‌బాబు ఉన్నారు.

వలకు చిక్కిన 15 కిలోల బంగారుతీగ



సూర్యాపేట జిల్లా మోతె మండలం మాధవరం చెరువుకు వరద తాకిడి పెరిగింది. కొత్త నీరు చేరుతుండటంతో గ్రామశివారులో వాగు వద్ద చుట్టుపక్కల గ్రామాల ప్రజలు చేపలు పడుతున్నారు. శుక్రవారం 15 కిలోల బంగారు తీగ చేప ఒకటి, మరో రెండు 10 కిలోల చేపలు వలకు చిక్కాయి.

(ఆంధ్రజ్యోతి-మోతె)

ఆంధ్రజ్యోతి విజిట్


మిర్యాలగూడలో వర్షాలకు జలమయమైన కాలనీ

వానొస్తే వీధులన్నీ బురదే


(ఆంధ్రజ్యోతి-మిర్యాలగూడ టౌన్)

నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో లోతట్టు కాలనీల ప్రజలు బిక్కుబిక్కుమంటుంటారు. చినుకుపడితే చిత్తడవుతున్నందుకు కారణాలున్నాయి. ఎక్కడబడితే అక్కడ నీరు నిలుస్తోంది. సరైన ప్రణాళిక, నాణ్యత పాటించకపోవడంతో కాల్వలు, నాలాలు పెద్దఎత్తున ఆక్రమణలు గురికావడంతో వర్షపు నీరు కాలనీలను ముంచేస్తోంది. చిన్నవర్షాలకు కూడా వీధులు నదులుగా, కాలనీలు జలమయంగా మారుతున్నాయి.

ఇటీవలి వర్షాలకు రంగారెడ్డి కాలనీ, షాబూనగర్, సుందర్‌నగర్, తాళ్లగడ్డ, ఇందిరమ్మ కాలనీలు జలమయం కాగా, నాలాలు, ప్రధాన డ్రైనేజీ కాల్వలు ఆక్రమణలకు గురై బంగారుగడ్డ, సీతారాంపురం, విద్యానగర్, హనుమాన్‌పేట, ఈదులగూడ ప్రాంతాల్లోని ఇళ్లు, వీధుల్లోకి భారీగా నీరు చేరింది. ఆర్టీసీ బస్టాండు, షాబూనగర్, తాళ్లగడ్డ ప్రభుత్వపాఠశాల ప్రాంగణాలు వర్షపు నీటితో నిండాయి. రాజీవ్‌చౌక్‌లో నీరు నిలిచి వాహనదారులు అవస్థలు పడ్డారు. మునిసిపల్ కమిషనర్ గుణవేణి శ్రీనివాస్ వివరణ ఇస్తూ డ్రైనేజీలు, నాలాలు ఆక్రమించుకున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

కొట్టుకుపోయిన వరిపైర్లు

డిండి: బాపన్‌కుంట అలుగు వరదనీటిలో బొగ్గులదొన ఉమ్మడి గ్రామపంచాయతీలో వరిపైర్లు కొట్టుకుపోయాయి. సుమారు 40 ఎకరాల్లో వరి పంటకు నష్టం కలిగిందని రైతులు తెలిపారు. బాపన్‌కుంట తలుపులు ఎత్తి ప్రధాన కాల్వకు పూర్తిస్థాయిలో నీటిని విడుదల చేయకపోవడం వల్లనే కుంట అలుగు పోస్తుందని రైతులు ఆరోపించారు. పంట నష్టపరిహారం చెల్లించాలని రైతులు కోరుతున్నారు.



సాగర్ ఎడమకాల్వలోకి దూసుకెళ్లిన కారు



నేరేడుచర్ల, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలంలో సాగర్ కాల్వలోకి కారు దూసుకెళ్లింది. ఎస్ఐ రవీందర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పెన్‌పహాడ్ మండలం అన్నారం గ్రామానికి చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి నారాయణ నరేష్ స్వగ్రామానికి వచ్చాడు. వరుసగా సెలవులు ఉండడంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఒంగోలులోని అత్తగారింటికి ఎలక్ట్రికల్ కారులో బయలుదేరాడు. రాత్రి కావడంతో నాగార్జునసాగర్ ఎడమకాల్వ కట్ట మీద ప్రయాణం చేస్తూ దాచారం-మేడారం మధ్యలో కాల్వలోకి ఉన్న ర్యాంపును రోడ్డుగా భావించి అటుగా వెళ్లాడు. వెంటనే కాల్వలో నీరు కనిపించడంతో అప్రమత్తమై కారులోనుంచి వెంటనే దూకేశాడు. కారు నీటి మునిగింది. వర్షాల నేపథ్యంలో సాగర్‌లో ఎడమకాల్వకు నీటి విడుదలను తగ్గించారు. దీంతో కారు పడిన చోటనే ఉండిపోయింది. శుక్రవారం కారును ట్రాక్టర్ సాయంతో బయటకుతీశారు. ఈ ఘటనపై ఎటువంటి కేసు నమోదు కాలేదని ఎస్ఐ తెలిపారు.


సోమవారం వర్షానికి ఇళ్లలో చేరిన వరద నీరు

నీరెళ్లేదారిలో నిర్మాణాలు

కొండమల్లేపల్లి : వర్షాకాలం వచ్చిందంటే నల్లగొండ జిల్లా కొండమల్లేపల్లి మండలం గౌరికుంట పంచాయతీ ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఈనెల 11వ తేదీ రాత్రి వర్షానికి దాదాపు 15 ఇళ్లు, తండా అంతా జలమయమైంది. గతంలో జానిగానితండా, అబ్బనబోయినగూడెం, పచ్చర్లబావి నుంచి వచ్చే వరద నల్లకుంటకు చేరేవి. అయితే మూడేళ్ల కిందట నల్లగొండ రోడ్డు అబ్బనబోయినగూడెం సమీపంలో నీరు వెళ్లే కాల్వపై పలు నిర్మాణాలు చేపట్టడంతో కుంటకు వెళ్లాల్సిన నీరంతా నల్లగొండ రోడ్డు మీదుగా గౌరికుంటతండాకు వెళ్తోంది. దీంతో తండాలోని ఇళ్లన్ని జలమయం అవుతున్నాయి. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.


నల్లగొండలో డ్యాన్స్ చేస్తున్న యువతి

అదరహో..!

● ఆకట్టుకున్న చిన్నారుల నృత్యాలు, శకటాల ప్రదర్శన

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాకేంద్రాల్లోని వేదికలపై చిన్నారుల ప్రదర్శనలు ఆకర్షించాయి. యాదాద్రి భువనగిరి జిల్లాకేంద్రంలో నిర్వహించిన సంక్షేమ పథకాల శకటాల ప్రదర్శన అబ్బురపరిచింది.


నల్లగొండలో చిన్నారుల నృత్య ప్రదర్శన


భువనగిరిలో ఉచిత విద్యుత్ శకటం


నల్లగొండలో జాతీయ గీతాలాపన చేస్తున్న చిన్నారులు


నల్లగొండలో బంజారా డ్యాన్స్




యాదాద్రి భువనగిరి జిల్లాకేంద్రంలో చిన్నారుల నృత్య ప్రదర్శన

మహిళ ఆత్మహత్య కేసులో నలుగురు అరెస్ట్

హుజూర్‌నగర్ /పాలకవీడు, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : మహిళ ఆత్మహత్య కేసులో పోలీసులు నలుగురిని అరెస్ట్ చేశారు. సూర్యాపేట జిల్లా పాలకవీడు ఎస్ఐ కోటేష్ శుక్రవారం తెలిపిన వివరాల ప్రకారం... పాలకవీడు మండలం రావిపాడు గ్రామానికి చెందిన భట్టు కళాశ్రీ ఈ నెల 9న ఆత్మహత్య చేసుకుంది. కళాశ్రీ తండ్రి వెచ్చాల శేషగిరిరావు పోలీసులకు ఫిర్యాదు చేశారు. తన కూతుర్ని వేధించి ఆత్మహత్య చేసుకునేలా భర్త, అతని కుటుంబ సభ్యులు వేధించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో కేసు విచారణ చేసిన కోదాడ డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి దర్యాప్తు చేశారు. జాన్‌పాడ్‌కు చెందిన కళాశ్రీ, రావిపాడుకు చెందిన పవన్ ప్రేమించుకోగా కుటుంబ సభ్యులు వారికి వివాహం చేశారు. ఏడు నెలల పాప ఉంది. పవన్ అదనపు కట్నం కోసం వేధించడం, మరో మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకోవడంతో పాటు తన కూతుర్ని వేధించేవాడని తండ్రి శేషగిరిరావు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అదనపు కట్నం కోసం వేధించడంతోనే మానసికంగా ఆమె విరక్తి చెంది ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ కోటేష్ తెలిపారు. ఈ కేసులో కళాశ్రీ భర్త పవన్, అత్త ఉమాదేవి, మామ హనుమంతరావు, ఆడబిడ్డ ప్రియదర్శినిలను అరెస్ట్ చేసి హుజూర్‌నగర్ కోర్టులో రిమాండ్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

కుక్కల దాడిలో మహిళకు గాయాలు

తుంగతుర్తి, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): కుక్కల దాడిలో మహిళకు గాయాలయ్యాయి. ఈ సంఘటన సూర్యాపేట జిల్లా తుంగతుర్తిలో శుక్రవారం జరిగింది. మండల కేంద్రంలోని ఐసీడీఎస్ కార్యాలయంలో పని చేస్తున్న ఏగూరి సంతోషి శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవానికి హాజరయ్యేందుకు ఉదయం కార్యాలయానికి వస్తుండగా వీధిలో ఉన్న కుక్కలు ఒక్కసారిగా ఆమెపై దాడి చేశాయి. దీంతో అమెకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే చికిత్స నిమిత్తం తుంగతుర్తి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

యాదగిరి క్షేత్రానికి మరిన్ని సౌకర్యాలు


ఆధ్యాత్మిక మాసపత్రికను ఆవిష్కరిస్తున్న మంత్రి సురేఖ తదితరులు

దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ

యాదగిరిగుట్ట, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : యాదగిరిగుట్ట దేవస్థానంలో మరిన్ని సదుపాయాలు కల్పిస్తున్నట్లు, ఆలయ అధికారులు, క్షేత్ర దర్శనానికి వచ్చే భక్తుల కోసం ఇబ్బందులు తొలగించేందుకు ఎంతగానో ఉపయోగపడనున్నట్లు దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ చెప్పారు. లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకునేందుకు శుక్రవారం ఆమె యాదగిరిగుట్టకు వచ్చారు. ఆలయ పూజారులు మంత్రికి పూర్ణకుంభ స్వాగతం పలికారు. ముందుగా ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, ఎమ్మెల్సీ చింతపండు నవీన్‌తో కలిసి క్షేత్రపాలకుడు ఆంజనేయస్వామిని దర్శించుకుని, ధ్వజస్తంభానికి మొక్కులు తీర్చుకున్నారు. స్వయంభువులకు ప్రత్యేక పూజలు చేయగా ముఖ మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనం చేశారు. అనంతరం లడ్డు ప్రసాదం, స్వామివారి చిత్రపటాన్ని ఆలయ ఈవో వెంకట్రావు అందజేశారు. అనంతరం ఆలయంలో యాదగిరి ఆధ్యాత్మిక మాస పత్రిక, ప్రోటోకాల్ కార్యాలయంలో జరిగిన ఈ-ఆఫీస్ కార్యక్రమాన్ని ఆవిష్కరించగా ఆలయ ప్రగతిపై ఆలయ ఈవో ఎస్. వెంకట్రావు వీడియో ప్రజంటేషన్ చేసిన అనంతరం మంత్రి మాట్లాడారు. రూ.56 కోట్లతో రీ-డెవలప్‌మెంట్ పనులు చేసేందుకు ప్రభుత్వం ఇప్పటికే అనుమతించిందన్నారు. యాదగిరిగుట్ట ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

గరుడ ట్రస్టుతో దాతల విరాళాల సేకరణ

గరుడ ట్రస్టుతో దాతల విరాళాల సేకరణ దేవస్థానానికి సులువు అవుతుందన్నారు. ఈ విధానంతో భక్తులకు ఉన్న చోటే నుంచే మొక్కులు తీర్చుకునే అవకాశం ఉందన్నారు. గరుడ ట్రస్టు ద్వారా అందిన మొత్తం ఖర్చు వివరాలను భక్తులకు తెలిసేలా చర్యలు చేపట్టడమే కాకుండా విరాళాల ద్వారా అందిన నగదుకు రశీదు, లడ్డు ప్రసాదం పంపితే దాతలు సంతృప్తి చెందుతారన్నారు. ట్రస్టుకు వచ్చే ఆదాయం స్వామివారి ప్రసాద వితరణ, వైద్యం, పేద పిల్లలకు విద్య అందించేందుకు వినియోగించనున్నట్లు వివరించారు. కాగిత రహిత కార్యాలయం ఈ-ఆఫీస్ విధానంతో సులభతరంగా ఉంటాయన్నారు. అధికారులు, ఉద్యోగులకు జవాబుదారీతనం పెరగనుందన్నారు. సామాన్య భక్తులకు ఇక్కడ అద్దె గదులు లేక ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రంలో నిద్ర చేయాలనుకునే భక్తుల కోసం త్వరలో కాటేజీలు నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. అవసరం మేరకు ఆలయ నిధులు వినియోగిస్తూ కాటేజీల నిర్మాణానికి దాతల సహకారం కోరుతున్నట్లు వివరించారు. వీటిని నిర్మించేందుకు దాతలు కూడా అందుబాటులో ఉన్నారని చెప్పారు. వీరి కోసం గదుల లోపల దాత ఇష్టప్రకారం బయట మాత్రం ఒకే నమూనాతో నిర్మించే విధంగా యోచిస్తున్నట్లు తెలిపారు. సీఎం ప్రత్యేక సంకల్పంతో రాష్ట్ర ఆలయాలను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నారన్నారు. ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో పాత ఆచారాల పునరుద్ధరణ చేశామని, అందుకు దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ పూర్తి సహకారం అందించారన్నారు. వేదమయంగా మారిన ఈ ప్రాంతం మరింత అభివృద్ధిని సాధించేందుకు రూ. 46 కోట్లతో వేద పాఠశాల నిర్మాణానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. 20 ఎకరాల్లో మెడికల్ కళాశాల కోసం నిర్మాణం కోసం కేటాయించగా ఈ ప్రాంత అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. ఎమ్మెల్సీ చింతపండు నవీన్ మాట్లాడుతూ దాతలు చేసిన సహాయంపై విస్తృత ప్రచారం ద్వారా వివరించాలన్నారు. కాగా, శ్రీ గరుడ ట్రస్టు కోసం ఫోన్ ద్వారా మంత్రి మాట్లాడగా హైదరాబాద్‌కు చెందిన భక్తులు చందా అశోక్ రూ.2లక్షలు, క్రిష్ణకాంత్ రూ. 1,00,116 విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో దేవాదాయ కమిషనర్ ఎస్.వెంకట్రావు, ధార్మిక సలహాదారుడు గోవిందహరి, కలెక్టర్ ఎం.హనుమంతరావు, భువనగిరి ఆర్డీవో మాలి కృష్ణారెడ్డి, అనువంశిక ధర్మకర్త భాస్కరాయణి నరసింహమూర్తి, ఆలయ డీఈవో దోర్బల భాస్కరశర్మ, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్యరెడ్డి, తహసీల్దార్ గణేష్‌నాయక్, ఏసీపీ పి.శ్రీనివాస్‌నాయుడు, పట్టణ ఇన్స్‌పెక్టర్ బొడ్డుపల్లి భాస్కర్, ట్రాఫిక్ సీఐ ఏ. క్రిష్ణ, ఎస్పీఎఫ్ సీఐ కే. శేషగిరిరావు, డీసీసీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.


సత్యదేవుని వ్రత మండపంలో వ్రతాలు చేస్తున్న మహిళ భక్తులు

సామూహిక వరలక్ష్మీవ్రతాలు

యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి కొండకింద ఆధ్యాత్మిక వాడల్లో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు శుక్రవారం నిర్వహించారు. రెండో అన్నవరంగా ప్రసిద్ధిగాంచిన ఇక్కడి దివ్యక్షేత్రంలో అధిక సంఖ్యలో మహిళా భక్తులు వ్రతాలు జరిపించారు. దేవాదాయ కమిషనర్, ఆలయ ఈవో ఎస్.వెంకట్రావు, అనువంశిక ధర్మకర్త భాస్కరాయణి నరసింహమూర్తి ప్రారంభించగా 230 మంది వ్రతాల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఏఈవో గజ్వేల్లి రఘు, పర్యవేక్షకుడు నటరాజన్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలు దేవాలయాలుగా ఉండాలి

మునుగోడు, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలలు దేవాలయాలుగా ఉండాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 43క్లస్టర్ పాఠశాలలను అభివృద్ధి చేయాలని నిర్ణయించిన నేపథ్యంలో హైదరాబాద్‌కు చెందిన ఆర్కిటెక్ట్ మురళితో కలిసి నల్లగొండ జిల్లా మునుగోడు, గట్టుప్పల్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల స్థలంతో పాటు, పద్మశాలికాలనీ సమీపంలోని పల్లె ప్రకృతి వనం వద్ద ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు. ప్రతి పాఠశాలను సర్వే చేయించి మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. పాఠశాలల్లోకి వస్తే దేవాలయాల్లోకి వచ్చిన అనుభూతి కలగాలన్నారు.

కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి చేస్తాం

మర్రిగూడ: ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి చేయడమే లక్ష్యమని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. మర్రిగూడ, నాంపల్లి మండలాల్లోని కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను క్లస్టర్ పాఠశాలల అభివృద్ధికి ఆర్కిటెక్ట్‌తో కలసి ప్రభుత్వ పాఠశాలలను పరిశీలించారు. ప్రతి మండల కేంద్రంలోని పాఠశాలలో వెయ్యి మంది విద్యార్థులు చదివేల మౌలిక సదుపాయాలు కల్పించనున్నట్లు తెలిపారు. ఈ త్వరలోనే పాఠశాల భవన నిర్మించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో మున్నయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ మేతరి యాదయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు విన్నమనేని రవీందర్‌రావు మాల్ మార్కెట్ చైర్మన్ నక్క శ్రీనివాస్, ఏర్పుల శ్రీశైలం, అజిత్ రెడ్డి, వెంకటయ్యపేట బాలయ్య, వెంకట్ రెడ్డి, అలవాల్ రెడ్డి నరసింహ నవీన్, లింగారెడ్డి, గ్యార వెంకటేష్ ఉన్నారు.

బతుకు క్రీడలో ఓడిన కబడ్డీ క్రీడాకారుడు


మహేష్(ఫైల్)

తిప్పర్తి/శాలిగౌరారం, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): ఆర్థిక ఇబ్బందులు తాళలేక కబడ్డీ క్రీడాకారుడు రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. గురువారం రాత్రి నల్లగొండ జిల్లా తిప్పర్తి మండల కేంద్రంలో ఈ సంఘటన జరిగింది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శాలిగౌరారం మండలకేంద్రానికి చెందిన బండారు మహేష్(37) 20 సంవత్సరాలుగా రాష్ట్రంలో జరిగిన పలు టోర్నమెంట్లలో పాల్గొన్నాడు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలోనూ ప్రతిభ చాటాడు. 15ఏళ్లుగా శాలిగౌరారం నేతాజీ యూత్‌క్లబ్‌లో కొనసాగుతూ పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాడు. ఓ ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తున్న మహేష్ కుటుంబ అవసరాలు, పిల్లల చదువులు, భార్య డిగ్రీ, పీఈటీ కోర్సు చదివేందుకు సుమారు రూ. 6లక్షల అప్పులు చేశాడు. భార్య స్వప్న నెల రోజుల క్రితమే మిర్యాలగూడ మండలం అవంతీపురంలోని కేజీబీవీలో పీఈటీ టీచర్‌గా విధుల్లో చేరింది.

ఆత్మహత్య చేసుకుంటానంటూ వాట్సప్‌లో వీడియో

మహేష్ గురువారం సాయంత్రం తన ద్విచక్ర వాహనంపై మిర్యాలగూడకు వెళ్లే క్రమంలో తిప్పర్తికి చేరుకున్న తర్వాత భార్యకు ఫోన్ చేసి తాను రైలు పట్టాల పక్కన ఉన్నానని, చనిపోవాలని నిర్ణయం తీసుకున్నానని వాట్సాప్‌లో వీడియో పెట్టాడు. స్వప్న వెంటనే మహేష్‌కు ఫోన్ చేసి తొందరపాటు నిర్ణయం తీసుకోవద్దని చెప్పి వెంటనే కుటుంబ సభ్యులకు సమాచారమిచ్చింది. కుటుంబ సభ్యులు సైతం మహేష్‌కు ఫోన్ చేసి ఆత్మహత్య చేసుకోవద్దని, వెంటనే శాలిగౌరారం రావాలని చెప్పారు. శాలిగౌరారం వస్తున్నానని, తనవద్దకు ఎవరూ రావొద్దని చెప్పిన మహేష్ గంట తర్వాత కూడా ఇంటికి రాకపోవడంతో కుటుంబసభ్యులు తిప్పర్తి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు మహేష్ ఆచూకీ కోసం గాలిస్తున్న క్రమంలో తిప్పర్తి సమీపంలోని కన్నెకల్ రైల్వే అండర్ ప్రాసెస్ వద్ద విగత జీవిగా కనిపించాడు. శుక్రవారం మధ్యాహ్నం నల్లగొండ ప్రభుత్వ ఆస్పత్రిలో పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని శాలిగౌరారం తీసుకవచ్చారు. విషయం తెలుసుకున్న కబడ్డీ క్రీడాకారులు, స్నేహితులు, బంధువులు, వివిధ పార్టీల నాయకులు పెద్దఎత్తున తరలివచ్చి మహేష్‌కు నివాళులర్పించారు.

కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య

ఆత్మకూరు(ఎం) ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన యాదాద్రి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం పోలిమెరాజులబావి గ్రామంలో శుక్రవారం జరిగింది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని మొరిపిరాల గ్రామపంచాయతీ మధిర గ్రామం పోలిమెరాజుల బావి గ్రామానికి చెందిన పంజాల మల్లేశం(28) ఆటో డ్రైవర్ భార్యపిల్లలతో హైదరాబాద్‌లో ఉంటున్నాడు. ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. కొన్ని రోజుల నుంచి మల్లేశం, భార్య సోని మధ్య డబ్బుల విషయం గొడవలు జరుగుతున్నట్లు గ్రామస్థులు తెలిపారు. మూడు రోజుల క్రితం మల్లేశం గ్రామానికి వచ్చాడు. శుక్రవారం ఇంట్లోలో ఎవరూ లేని సమయంలో ఆత్మహత్య చేసుకున్నాడు. తల్లి పనికి వెళ్లి సాయంత్రం ఇంటికి వచ్చి చూడగా కొడుకు ఫ్యాన్‌కు వేలాడుతూ కన్పించాడు. ఆత్మహత్యకు కారణాలు తెలియాల్సి ఉంది.

మధ్యవర్తిత్వమే మహా అవకాశం





సమాజంలో అనాదిగా ఉన్న సంప్రదాయాల్లో మధ్యవర్తిత్వం, రాజీ మార్గంలో పరిష్కారాలు కూడా ఉన్నాయి. కాలక్రమంలో ఏర్పడిన న్యాయ వ్యవస్థతో ఆ రెండు తాత్కాలికంగా కాస్త పూర్వ వైభవాన్ని కోల్పోయాయి. అదే కాలానుగుణ మార్పులతో న్యాయ, చట్ట వ్యవస్థల్లో తిరిగి ఆ రెండింటికీ ప్రాధాన్యం ఇవ్వాలనే పరిస్థితి వచ్చింది. కోర్టులపై కేసుల భారం తగ్గించడం, రాజీ మార్గంలో కేసుల పరిష్కారాలు తదితర బహుళ ప్రయోజనాలతో ఇప్పటికే అమలులో ఉన్న జాతీయ లోక్ అదాలత్ వ్యవస్థకు అదనంగా మధ్యవర్తిత్వం, రాజీ పథకాన్ని న్యాయవ్యవస్థ ఇటీవలే అమలులోకి తెచ్చింది. ఈ నూతన వ్యవస్థను రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ పర్యవేక్షిస్తుంది.

- (ఆంధ్రజ్యోతి, భువనగిరి టౌన్)

» కేసులను పరిష్కరించుకునే చక్కని మార్గం
» క్రిమినల్ మినహా మిగతా అన్నింటికీ..
» ఇరుపక్షాల పరస్పర అంగీకారమే ఆమోదయోగ్య మార్గం
» ప్రారంభమైన 90 రోజుల అవగాహన ప్రచారం

కేసులను సులభంగా పరిష్కరించుకునే ప్రక్రియలో మధ్యవర్తిత్వ చట్టం -2023 కీలకం కానున్నది. క్రిమినల్ మినహా మిగతా కేసులన్నీ ఈ చట్టం పరిధిలో పరిష్కరించుకునే అవకాశాలు ఉన్నాయి. మధ్యవర్తిత్వ చట్టం సివిల్ ప్రొసీజర్ కోడ్ సెక్షన్ 89 ప్రకారం సివిల్ తదితర లిటిగేషన్ కేసులు ప్రొసీడింగ్స్‌కు ముందు మధ్యవర్తిత్వం మార్గంలో పరిష్కారానికి కోర్టు అవకాశం కల్పిస్తుంది. ఈ మేరకు కేసుల రాజీపై ఇరుపక్షాల ఏకాభిప్రాయం ఆధారంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ పరిధిలోని మీడియేషన్ ప్యానల్‌కు బదిలీ చేస్తారు. మీడియేషన్ ప్యానల్‌లో ఒకరిని మధ్యవర్తి గా నమోదైన న్యాయవాదుల్లో ఒకరిని మధ్యవర్తిగా జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ నియమిస్తుంది. ఇరుపక్షాలు సంతృప్తి చెందేలా తేలికపాటి షరతులతో సహజ న్యాయ సూత్రాలకు అనుగుణంగా పరిష్కారం ఉంటుంది. 122 రోజుల్లో ఇరుపక్షాలు పరస్పర అంగీకారంతో కేసును పరిష్కరించుకోవాల్సి ఉంటుంది. పరిష్కారానికి అవకాశాలు ఉంటే మరో 60రోజుల గడువును పొడిగిస్తారు. ప్యానల్ మధ్యవర్తిత్వంతో కుదిరిన ఒప్పందం లేదా పరిష్కారం తుది నిర్ణయంగా పరిగణిస్తారు. దీనికై ఏ స్థాయిలోనూ కోర్టుకు కూడా అప్పీల్‌కు వెళ్లే అవకాశం ఉండదు. అయితే ఇరు పక్షాలలో ఒక పక్షమే పరిష్కారం కోసం న్యాయ సేవ అధికార సంస్థను సంప్రదించవచ్చు. ఈ మేరకు సంబంధిత అధికారులు ఎదుటి పక్షానికి సమాచారం ఇస్తారు. ఆ పక్షం కూడా రాజీకి అంగీకరిస్తే తదుపరి మధ్యవర్తిత్వపు చర్యలను చేపడతారు. ఈవిధానంలో సివిల్, వైవాహిక, ఆస్తి, పొరుగు, వినియోగదారుల తదితర తగాదాలను పరిష్కరించుకోవచ్చు.

కమర్షియల్ డీస్పూట్ చట్టం 2015

ఆర్థిక లావాదేవీల వివాదాలను కూడా మధ్యవర్తిత్వ చట్టం పరిధిలో పరిష్కరించుకునే వెసులుబాటు లభించింది. గతంలో రూ.10లక్షలకు పైబడిన వాణిజ్య వివాదాలనే వాణిజ్య కోర్టుల పరిధిలో పరిష్కరించుకునే అవకాశం ఉండేది. కానీ కమర్షియల్ డీస్పూట్ 2015చట్టానికి ఇటీవల చేసిన సవరణల ప్రకారం సెక్షన్-12ఏ ప్రకారం రూ.10లక్షల పరిధిని రూ. 3లక్షలకు కుదిస్తూ రూ.కోటి ఆ పైబడి విలువైన వాణిజ్య వివాదాలను మీడియేషన్ ప్యానల్ ద్వారా మధ్యవర్తిత్వం విధానంలో పరిష్కరించుకునే వెసులుబాటును మధ్యవర్తిత్వం చట్టం కల్పిస్తోంది. 120 రోజుల పరిష్కార గడువు ఉండగా మరో 60 రోజుల పొడగింపు లభిస్తుంది. అయితే ఈ తరహా వివాదాలను కోర్టు వెలుపల ఇరుపక్షాలు నమ్మకంపైన మధ్యవర్తి ద్వారా కూడా పరిష్కరించుకునే కుదుర్చుకున్న ఒప్పందం ఆధారంగా మీడియేషన్ ప్యానల్ ముందుకు వచ్చి ఆ ఒప్పందం మేరకు యథాతథంగా పరిష్కరించుకునే అవకాశం కూడా ఉంది. కానీ ప్రైవేటు ఒప్పందాన్ని మీడియేషన్ ప్యానల్ తిరిగి తన విధానంలో పునఃసమీక్షించి రాజీ కుదుర్చు వివాదాన్ని పరిష్కరిస్తుంది. ఇక్కడ ప్రైవేటు ఒప్పందాన్ని మీడియేషన్ ప్యానల్ రాజీ పరిష్కారానికి ఒక ఆధారంగా మాత్రమే పరిగణిస్తుంది. అయితే ఈ కోర్టులు ప్రస్తుతం ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో మాత్రమే ఉన్నాయి. దీంతో వాణిజ్య వివాదాల పరిష్కారానికి జిల్లా న్యాయ సేవా అధికార సంస్థలను ఆశ్రయిస్తే ఆయా జిల్లాల మీడియేషన్ ప్యానల్‌కు సిఫారసు చేస్తారు. ఇందులో కూడా లిటిగేషన్, ప్రీ లిటిగేషన్ వాణిజ్య, ఆర్థిక లావాదేవీలు తదితర కేసులను పరిష్కరించుకోవచ్చు. అయితే సవరణ చట్టం ప్రకారం వాణిజ్య కేసుల పరిష్కారం కోసం కోర్టులను ఆశ్రయించే ముందు తప్పనిసరిగా మధ్యవర్తిత్వపు పరిష్కారానికి కృషి చేయాల్సి ఉంటుంది. ఆ విధానంలో పరిష్కారం లభించని మాత్రమే కోర్టులకు వెళ్లే అవకాశం ఉంటుంది.

ఉపయోగాలు...

వివాదాల పరిష్కారం, న్యాయం కోసం కోర్టులను ఆశ్రయించడం సర్వసాధారణమే. కానీ పలు కారణాలతో ఏళ్ల గడుస్తున్నా కోర్టుల్లో కేసులు పరిష్కారం కావడం లేదు. దీంతో కక్షిదారులు పలు ఇబ్బందులకు గురి అవుతున్నారు. అదే సమయంలో కోర్టులపై కేసుల భారం కూడా పెరుగుతోంది. ఈ నేపథ్యంలోనే రాజీ పడదగిన కేసులను పరస్పరం అంగీకారంతో ప్రతీ మూడు నెలలకు జరిగే జాతీయ లోక్ అదాలత్‌లో పరిష్కరించుకునే అవకాశాలను న్యాయ వ్యవస్థ కల్పించింది. ఈ విధానంలో ఇరుపక్షాలు అంగీకరిస్తేనే కేసులు పరిష్కారమవుతాయి. కాని నూతనంగా అమలులోకి తెచ్చిన మధ్యవర్తిత్వం, రాజీ పథకం ద్వారా ఇరుపక్షాలకు న్యాయ వ్యవస్థనే మీడియేషన్ ప్యానల్ రూపంలో న్యాయ సేవలు అందిస్తూ సామాజ న్యాయం సూత్రాల మేరకు కేసులను పరిష్కరించుకునే అవకాశం కల్పిస్తోంది. ఇరుపక్షాలు తమ వాదనలను , డిమాండ్లను వివరించే అవకాశం ఉంటుంది. ఇరుపక్షాలకు ఒక్క న్యాయవాదే మధ్యవర్తిగా వ్యవహరిస్తారు. దీంతో ఇరుపక్షాలు వాదనలు, చర్చలతో జరగాల్సిన న్యాయంపై మధ్యవర్తి నిక్కార్సుగా, స్పష్టంగా వివరిస్తూ రాజీ కుదిరించేందుకు ప్రయత్నిస్తారు. ఫలితంగా ఇరుపక్షాలకు తృప్తికర న్యాయం లభిస్తుందని అధికారులు పేర్కొంటున్నారు. మధ్యవర్తిత్వం ద్వారా న్యాయం జరగదని భావిస్తే మధ్యవర్తి ప్రక్రియ నుంచి వైదొలగి కోర్టుల్లో కేసులను యథాతథంగా కొనసాగించుకోవచ్చును. అయితే పరిష్కరించుకుంటే ఇరుపక్షాలకు ఆర్థిక భారం తప్పడంతో పాటు సమయం ఆదా అవుతుంది. ఇరువురికీ విశ్వసనీయ, గౌరవ ప్రదమైన పరిష్కారం లభిస్తుంది. నూతన మధ్యవర్తిత్వ విధానంపై జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ 10రోజుల క్రితం 90రోజుల అవగాహన క్యాంపెయిన్‌ను ప్రారంభించింది. మొదటగా న్యాయవాదులకు అవగాహన కల్పిస్తున్నారు. సంస్థ నిర్వహించే ప్రక్రియ కార్యక్రమంలో కేసుల పరిష్కారానికి మధ్యవర్తిత్వం ప్రాధాన్యతను వివరిస్తున్నారు.

మీడియేషన్ ప్యానల్‌లో ఎవరుంటారు?

మధ్యవర్తిత్వం, రాజీ పథకం కోసం జిల్లా న్యాయసేవా అధికార సంస్థ మీడియేషన్ కౌన్సిల్ ఏర్పాటు చేస్తుంది. ప్రతీ జిల్లాకు ఒక మీడియేషన్ కౌన్సిల్ ఉంటుంది. న్యాయవాద వృత్తిలో ఏడు సంవత్సరాల అనుభవం ఉన్న వారు, విశ్రాంత న్యాయమూర్తులు మీడియేషన్ ప్యానల్‌కు అర్హులు. పరిష్కారమైన కేసుల ఆధారంగా వీరికి గౌరవ భృతి లభిస్తుంది. యాదాద్రి భువనగిరి జిల్లా మీడియేషన్ ప్యానల్‌కు నలుగురు న్యాయవాదులు నియమితులు కాగా తాజాగా మరో 17మంది న్యాయవాదులను జిల్లా న్యాయసేవా అధికార సంస్థ సిఫారసు చేసింది. వీరందరికీ న్యాయ వ్యవస్థలో ఢిల్లీ కేంద్రంగా పని చేసే మీడియేషన్ అండ్ కౌన్సిలేషన్ ప్రాజెక్టు కమిటీ (ఎంసీపీసీ) త్వరలో 40 గంటల శిక్షణ ఇవ్వనుంది.

జిల్లా టాపర్‌కు చెక్కు అందజేత

కనగల్, ఆగస్టు 15: (ఆంధ్రజ్యోతి): పదో తరగతి ఫలితాల్లో జిల్లా టాపర్‌గా నిలిచిన కురంపల్లి హైస్కూల్ విద్యార్థి ఫులకరం శ్రీకాంత్‌కు స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని శుక్రవారం స్థానిక ఎంఆర్సీలో ఎంఈవో రూ.పదివేల చెక్కును ప్రోత్సాహక బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈవో పద్మ మాట్లాడుతూ శ్రీకాంత్ మరెన్నో ర్యాంకులు సాధించి జీవితంలో ఉన్నతంగా స్థిరపడాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సీఆర్పీ సంతోష్, ఆర్ఎల్‌డీ రవీ, వేణు తదితరులున్నారు.

వనవాసం వెళ్లిన కనగల్ గ్రామస్థులు

కనగల్, ఆగస్టు 15: (ఆంధ్రజ్యోతి) శ్రావణమాసం పురస్కరించుకుని శుక్రవారం కనగల్ గ్రామస్తులు వనవాసం(చెట్లకిందికి) వెళ్లారు. ఉదయం ఇళ్ల నుంచి బయలేరి సమీప పంట భూముల్లోకి చేరుకున్నారు. అక్కడే వంట వార్పు చేసుకుని భోజనాలు చేశారు. సాయంత్రం సమయంలో తిరిగి ఇళ్లకు వచ్చారు. ప్రతి ఏటా వనవాసం వెళ్లడం అనాదిగా కొనసాగుతోందని గ్రామస్తులు తెలిపారు.

ప్రజలందరికీ స్వాతంత్ర్య ఫలాలు

స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని వాడవాడలా మువ్వన్నెల జెండా ఎగురవేశారు. ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామపంచాయతీల వద్ద, పాఠశాలల్లో, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేసి జాతీయగీతాన్ని ఆలపించారు.



నల్లగొండ టౌన్, రామగిరి, నల్లగొండ రూరల్, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): దినోత్సవాన్ని పురస్కరించుకొని కలెక్టరేట్‌తో పాటు జిల్లా పరిషత్ కార్యాలయంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి జాతీయ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో అ దనపు కలెక్టర్ శ్రీనివాస్, కలెక్టరేట్ పరిపాలనాధికారి మోతీ లాల్ పాల్గొన్నారు. ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ శరత్ చంద్ర పవార్ జాతీయజెండా ఎగురవేశారు. టీఎన్‌జీవోస్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు నాగిళ్ళ మురళి, బీఆర్ఎస్ కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్ర కుమార్ జాతీయజెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో జడ్పీ మాజీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్‌రెడ్డి, చిరుమర్తి లింగయ్య, నాయకులు చీర పంకజ్‌యాదవ్, రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, మందడి సైదిరెడ్డి పాల్గొన్నారు. బీజేపీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో నాయకులు వీరెళ్లి చంద్రశేఖర్, గోలి మధుసుదన్‌రెడ్డి, పిల్లి రామ రాజు, పోతేపాక సాంబయ్య, గడ్డం మహేష్ పాల్గొన్నారు. టీడీపీ కార్యాలయంలో నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు కసిరెడ్డి శేఖర్‌రెడ్డి జాతీయ జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో తుమ్మల మధు సూదన్‌రెడ్డి, ఎల్వీయాదవ్, గుండు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఎంవీఎన్ విజ్ఞాన కేంద్ర కన్వీనర్ అక్కెనపల్లి మీన య్య జాతీయ జెండా అవిష్కరించారు. కార్యక్రమంలో ట్రస్ట్ కార్యనిర్వాహక కార్యదర్శి పి. నర్సిరెడ్డి, తుమ్మల వీరారెడ్డి, పాలడుగు నాగార్జున, బండ శ్రీశైలం, ఎండీ. సలీం, వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు. మునిసిపల్ కార్యాలయంలో కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ జెండా అవిష్కరించారు. అసిస్టెంట్ కమిషనర్ రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.


కోర్టులో..

శాలిగౌరారం: శాలిగౌరారంలో తహసీల్దార్ జహీరుద్దీన్, ఎంపీడీవో జ్యోతి లక్ష్మి, ఎస్‌ఐ సైదులు, మార్కెట్ చైర్మన్ పాదూరు శంకర్‌రెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ సీఎంరెడ్డి, పీహెచ్‌సీలో డాక్టర్ శిల్ప, జాతీయ జెండాలు ఎగురవేశారు.

గట్టుప్పల్: తహసీల్దార్ రాములు, ఎస్‌ఐ రాజశేఖర్, ఎంఈవో అమ్మ తాదేవి జెండా ఆవిష్కరించారు.

కట్టంగూరు: కట్టంగూరులో ఎస్‌ఐ రవీందర్, ఎంపీడీవో జ్ఞానప్రకాశ్‌రావు, ఆర్‌ఐ కు మార్‌రెడ్డి, డాక్టర్ శ్వేత జెండాలు ఎగురవేశారు.

చిట్యాలరూరల్: నార్కట్‌పల్లి: తహసీల్దార్ ఎల్. వెంకటేశ్వర్‌రావు, ఎంపీడీవో ఉమేశ్‌చారి, ఎస్‌ఐ క్రాంతికుమార్, ఏపీవో యాదయ్య, ఏపీఎం శ్రీదేవి, ఏవో గౌతమ్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

మర్రిగూడ: ఎంపీడీవో మున్నయ్య, తహసీల్దార్ జక్కరి శ్రీనివాస్, పోలీస్ స్టేషన్‌లో సీఐ దూది రాజు, ఎస్‌ఐ కృష్ణారెడ్డి, ఎంఈవో బిట్టు శ్రీనివాస్, ప్రభుత్వాస్పత్రిలో శంకర్‌నాయక్, డాక్టర్ శాలిని జెండా ఎగురవేశారు.

కేతేపల్లి: తహసీల్దార్ రమాదేవి, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎస్‌ఐ సతీశ్, ఏవో పురుషోత్తం, పీహెచ్‌సీ వైద్యాధికారి అర్చనలు తమ కార్యాలయాల వద్ద జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

చండూరు రూరల్: మండలంలోని బోడంగిపర్తి, కొండాపురం, బంగారిగడ్డ తదితర పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. బోడంగిపర్తి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మంచికంటి గోపమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.20 వేల విలువైన బహుమతులు అందజేశారు.

చిట్యాల, చిట్యాల రూరల్: మునిసిపల్ కార్యాలయంలో కమిషనర్ దండు శ్రీనివాస్, పోలీస్‌స్టేషన్‌లో సీఐ నాగరాజు, తహసీల్దార్ కృష్ణనాయక్, జాతీయ పతాకాలను ఆవిష్కరించారు.

నకిరేకల్: పలు చోట్ల నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం జాతీయ జెండా ఎగురవేశారు. మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చెవుగోని రజిత, వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో మార్కెట్ చైర్‌పర్సన్ గుత్తా మంజుల, పీఏసీఎస్ కార్యాలయంలో పీఏసీఎస్ చైర్మన్ నాగులవంచ వెంకటేశ్వర్‌రావు జెండా ఎగురవేశారు.

కనగల్: తహసీల్దార్ పద్మ, ఎంపీడీవో కార్యాలయంలో ప్రత్యేకాధికారి పి.సుబ్బారావ్, సబ్‌స్టేషన్‌లో ఏఈ ఆర్‌జేఎస్‌కుమార్, పీహెచ్‌సీలో డాక్టర్ రామక్రిష్ణ, ఎస్‌ఐ రాజీవ్‌రెడ్డి తమ కార్యాలయాల్లో జెండా ఎగురవేశారు.

మునుగోడు: ఎందరో మహనీయులు, ఎన్నో త్యాగాల ఫలితమే స్వాతంత్ర్య దినోత్సవం అని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. మునుగోడు క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు. అదేవిధంగా ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాయాలు, ప్రజాసంఘాలు తమ కార్యాలయాల ఎదుట జాతీయ పతాకాలను అవిష్కరించారు. కార్యక్రమాల్లో శ్రీనివాస్‌రెడ్డి, ఇన్‌ఛార్జి తహసీల్దార్ నేలపట్ల నరేష్, ఇన్‌ఛార్జి ఎంపడీవో విజయ్‌భాస్కర్, ఎస్‌ఐ ఇరుగు రవి, మార్కెట్ చైర్మన్ దోటి నారాయణ, ఇన్‌ఛార్జి ఎంఈవో మల్లేశం, కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

నకిరేకల్ పింఛనర్ల అసోసియేషన్ భవన్‌లో ప్రభుత్వ రిటైర్డు ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రామలింగం పతాకావిష్కరణ చేశారు. కందుల సోమయ్య, పాపిరెడ్డి, రామచంద్రయ్య, వెంకటనారాయణ పాల్గొన్నారు.


బీజేపీ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న నాగం వర్షిత్‌రెడ్డి


మునిసిపల్ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న కమిషనర్


జెండా వందనం చేస్తున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి


నకిరేకల్‌లో జాతీయ జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం


టీడీపీ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న నాయకులు


బీఆర్ఎస్ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న రవీంద్రకుమార్

మంత్రికి డీసీసీబీ కృతజ్ఞతలు



నల్లగొండ, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): పీఏసీఎస్‌లకు, డీసీసీబీ పాలకవర్గానికి ఆరు నెలల పాటు గడువు పెంచినందుకు శుక్రవారం జిల్లా కేంద్రంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ పాశం సంపత్‌రెడ్డి, గొల్లగూడ పీఏసీఎస్ చైర్మన్ ఆలకుంట్ల నాగరత్నం రాజు తదితరులు పాల్గొన్నారు.

హమాలీ కార్మికులకు దుస్తుల పంపిణీ

నల్లగొండ టౌన్, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం నల్లగొండ కార్యాలయంలో మార్కెట్ చైర్మన్ జూకూరి రమేష్ జాతీయజెండాను ఆవిష్కరించారు. మార్కెట్ యార్డులో లైసెన్సు పొందిన 87 మంది హమాలీలకు ఒక జత ఖాకీ యూనిఫాంలను అందచేశారు. కార్యక్రమములో జిల్లా మార్కెటింగ్ అధికారి ఛాయదేవి, మార్కెట్ వైస్ చైర్మన్ జె. వెంకట్‌రెడ్డి, సభ్యులు ఏళ్ల రవీందర్‌రెడ్డి, సుంకిరెడ్డి సైదిరెడ్డి, వాడాల జానయ్య, చిట్టిపోలు నాగయ్య, కుక్కడపు శ్రీనివాస్, మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు రేపాల బద్రాద్రి, జూలకంటి ఇంద్రారెడ్డి పాల్గొన్నారు

విద్యార్థులకు షూ పంపిణీ

కనగల్, ఆగస్టు 15: (ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని పగిడిమర్రి ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు గ్రామ మాజీ సర్పంచులు, గోలి బ్రదర్స్ షూస్ పంపిణీ చేశారు. పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు ప్రతి ఏటా స్టడీ మెటీరియల్‌ను అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య దినత్సోవం పురస్కరించుకొని మునుగోడు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం పేద విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ చేశారు. స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఎనిమిది మంది పేద విద్యార్థులను గుర్తించి రూ. 50వేల విలువైన సైకిళ్లను అందజేశామని క్లబ్ ప్రతినిధులు తెలిపారు. ఈకార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు లయన్ నారబోయిన రవిముదిరాజ్, లయన్ పాలకూరి నరసింహగౌడ్, కోశాధికారి లయన్ మిర్యాల వెంకటేశం, ఉపాధ్యక్షులు మిర్యాల వెంకన్న, అనంత స్వామిగౌడ్, సభ్యులు మిర్యాల శ్రీనివాస్, నారబోయిన సుధాకర్, కుమారస్వామి, మిర్యాల మధుకర్, కృపానందం పాల్గొన్నారు.

ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు

కనగల్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): దర్వేశిపురం స్టేజీ వద్ద గల రేణుకా ఎల్లమ్మ ఆలయాన్ని జిల్లా జడ్జి నాగరాజు కుటుంబ సమేతంగా శుక్రవారం సందర్శించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలను జరిపించారు. చీరసారె ఒడిబియ్యం అందజేసి మొక్కు చెల్లించుకున్నారు. నాలుగో శుక్రవారం పురస్కరించుకుని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. కార్యక్రమాల్లో సీనియర్ అసిస్టెంట్ జినుకుంట్ల చంద్రయ్యగౌడ్, ఉపేందర్‌రెడ్డి, నాగరాజు తదితరులున్నారు.

నల్లగొండను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం

(5వ పేజీ తరువాయి)

ఈ పథకం కింద జిల్లాలో ఇప్పటి వరకు 2,43,175మంది గృహ వినియోగదారులకు లబ్ధి చేకూరిందన్నారు.

● జిల్లాలో విద్యా సంస్థల్లో ఎంబీఏ, ఏకాం, ఇంజనీరింగ్ కోర్సులు విజయవంతంగా నడుస్తున్నాయన్నారు. ప్రపంచ ఔషధరంగంలో తెలంగాణ మొదటి స్థానంలో నిలుస్తోందన్నారు. 2026-27 విద్యా సంవత్సరం నుంచి బీఫార్మసీ, డీఫార్మసీ, ఎల్ఎల్‌బీ, ఎల్ఎల్ఎం కోర్సులను ప్రారంభిస్తామన్నారు.

● ఏఎమ్మార్పీ కాల్వల్లో లైనింగ్ లేకపోవడంతో ఆయకట్టు దిగువ భూములకు సకాలంలో నీరు అందడంలేదని, ఈ సమస్యను పరిష్కరించేందుకు ఎస్ఎల్‌బీసీ కాల్వకు 110కిమీల పొడవున లైనింగ్ పనులు చేయడానికి రూ.442కోట్లను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. అదేవిధంగా ఎస్ఎల్‌బీసీ కాల్వకు సంబంధించి అన్ని డిస్ట్రిబ్యూటర్ కాల్వ పనులు రూ.300కోట్లతో చేపడతామన్నారు.

● విజయవాడ హైవేపై ఉన్న ప్రమాదాల దృష్ట్యా చౌటుప్పల్, చిట్యాల, పెద్దకాపర్తి, సీతారాంపురం వరకు 17బ్లాక్ స్పాట్‌లలో తాను ఎంపీగా ఉన్నప్పుడు కేంద్ర మంత్రిని అడగ్గానే అండర్ పాస్‌లు, ఫ్లైఓవర్ల నిర్మాణ పనులకు ఆమోదం లభించిందని, పనులు వేగంగా సాగుతున్నాయన్నారు. అదేవిధంగా ఎల్‌బీనగర్ నుంచి మల్కాపూర్ రోడ్డు వరకు ఆరులేన్ల రహదారి పనులు చివరి దశకు చేరాయన్నారు. హైదరబాద్-విజయవాడ రహదారిని ఆరులేన్లుగా విస్తరిస్తామన్నారు.

● రైతుల ఆర్థిక భరోసా కల్పించేందుకు ఎకరానికి రూ.6వేల చొప్పున 5,26,363మంది రైతుల ఖాతాల్లో రూ.716.48కోట్లు జమ చేశామన్నారు. రైతుబీమా పథకం కింద ఇప్పటి వరకు 2,98,103మంది రైతులు పేర్లు నమోదు చేసుకున్నారని తెలిపారు. వ్యవసాయ యాంత్రీకరణ కింద ప్రభుత్వం జిల్లాలో రూ.807.29కోట్ల సబ్సిడీతో 10,475యంత్ర పరికరాలను పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉందన్నారు.

● యాదాద్రి థర్మల్ పవర్‌స్టేషన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయని, ఈ ఏడాది డిసెంబరు నాటికి మిగిలిన మూడు యూనిట్ల నిర్మాణం పూర్తికి కృషి చేస్తామన్నారు. ప్రస్తుతం రోజుకు 38.4మిలియన్ల యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతోందన్నారు.

● నల్లగొండ పట్టణంలో లతీఫ్‌సాహెబ్ గుట్ట, బ్రహ్మంగారి మఠానికి ఘాట్ల రోడ్ల నిర్మాణానికి రూ.140కోట్లు మంజూరయ్యాయని, పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. కలెక్టరేట్‌లో అదనపు గదుల నిర్మాణం కోసం రూ.36కోట్లు మంజూరు చేశామన్నారు.

● జిల్లా పోలీస్ యంత్రాంగం శాంతిభద్రత పరిరక్షణ కోసం మిషన్ పరివర్తన్ కార్యక్రమం చేపట్టిందన్నారు. జిల్లాను గంజాయి రహితంగా మార్చేందుకు, గంజాయి రవాణాను అరికట్టేందుకు చెక్ పోస్టులను ఏర్పాటు చేసి గట్టి నిఘా పెట్టిందన్నారు.



ఘనంగా సీత్లా పండుగ



మర్రిగూడ, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గిరిజనులు సీత్లా పండుగను శుక్రవారం ఘనంగా నిర్వహించుకున్నారు. కమ్మగూడ గ్రామపంచాయతీ పరిధిలోని భీమ్లాతండాకు చెందిన గిరిజనులు ఆరాధ్య దేవతలైన ఏడుగురు తల్లులకు మూడు రోజుల నుంచి సీత్ల పండుగను నిర్వహించుకుంటున్నారు. బీమ్లా తాండాకు చెందిన గిరిజనుల తాత ముత్తాతలు ఈ సీత్ల పండుగను నిర్వహించుకునే వారు. 25 సంవత్సరాల నుండి ఈ పండుగను జరుపుకోకుండా నిలిపివేశారు. తాతలు ముత్తాత్తలు చేసిన సీత్ల పండుగను మరవకుండా గిరిజనులు 25 సంవత్సరాల అనంతరం తిరిగి ఈ సీత్ల పండుగను ఘనంగా మూడు రోజుల నుంచి నిర్వహించుకుంటున్నారు. గిరిజనల మహిళలు ఉపవాసాలు ఉంటూ వాళ్ల దేవతలైన ఏడుగురు తల్లులకు ప్రత్యేక పూజలు సాంప్రదాయ బద్ధంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో రమావత్ లక్ష్మణ్ నాయక్, రామావత్ శ్రీను నాయక్, బిక్షం నాయక్, దీప్లా నాయక్, ఆంబోతు కిషన్, విజయ్ నాయక్, సక్రు విజయ, శోభ, ధరణి, జ్యోతి, సుగుణ ఉన్నారు.

మేకల మారమ్మ మృతి సీపీఐకి తీరని లోటు

మర్రిగూడ, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): మేకల మారమ్మ మృతి పార్టీకి తీరని లోటని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, సీపీఐ జాతీయ కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే పల్ల వెంకట్‌రెడ్డి అన్నారు. మండలంలోని శివన్నగూడ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మేకల మారమ్మ అనారోగ్యంతో మృతిచెందడం పట్ల పలువురు సీపీఐ నాయకులు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి శ్రద్ధాంజలి ఘటించి, ఆమె కుటుంబాన్ని పరామర్శించారు. మేకల మారెమ్మ 1995 సంవత్సరంలో జరిగిన స్థానిక సంస్థ ఎన్నికల్లో సర్పంచిగా పోటీ చేసి గెలుపొందారు. గ్రామ అభివృద్ధి కోసం పలు సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించి ప్రజల మన్ననలు పొందారన్నారు. అంత్యక్రియలు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి బూడిద సురేష్, మండల సీపీఐ ఇన్చార్జి కన్వీనర్ బుర్ర శేఖర్, ఆకుల రఘుమయ్య, ఇసుకల మహేందర్, ఈదుల బిక్షంరెడ్డి, ఆకుల వెంకటరమణ, కళ్లెం యాదగిరిరెడ్డి, బుర్ర అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

ఒక్కరికీ దక్కని గౌరవం!

(5వ పేజీ తరువాయి)

ఫిర్యాదులపై కలెక్టర్ సహా ఉన్నతాధికారులు సీరియస్ అయ్యారు. దాదాపు 59మంది పంచాయతీ కార్యదర్శులు ఈ తప్పిదాలు చేసినట్లు గుర్తించి, వారికి షోకాజ్ నోటీసులు జారీచేశారు. మొత్తం విచారణ పూర్తయ్యాక వీరిపై ఎలాంటి చర్యలు తీసుకుంటారో తేలాల్సి ఉంది. ఈ పరిస్థితుల్లో మొత్తంగా పంచాయతీ కార్యదర్శుల పనితీరుపై కలెక్టర్ తీవ్ర అసంతృప్తిలో ఉండడం వల్లే తాజాగా వారిలో ఎవరికీ ప్రశంసాపత్రాలు ఇవ్వలేదనే చర్చ సాగుతోంది. గ్రామపంచాయతీలకు పాలకవర్గాలు లేకపోవడంతో పంచాయతీల నిర్వహణ కష్టతరంగా మారడం, అదే సమయంలో ప్రభుత్వం నుంచి సర్వేలు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం పరిశీలనలు, తాజాగా పంచాయతీ ఎన్నికల కోసం వార్డుల వారీగా ఓటర్ల జాబితాల తయారీ, అంగన్‌వాడీలకు వచ్చే రేషన్ పరిశీలన వంటి బాధ్యతలు కార్యదర్శులే నిర్వహించాల్సి ఉంటోంది. దీంతో పని ఒత్తిడి కూడా పెరిగిందని కార్యదర్శులు చెబుతుంటే, ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేసే అన్ని పథకాలు, కార్యక్రమాలను క్షేత్రస్థాయిలోకి పారదర్శకంగా తీసుకెళ్లాల్సిన కీలక బాధ్యతలు ఉన్న కార్యదర్శులు తప్పిదాలకు పాల్పడితే మొత్తం ప్రభుత్వానికే అపవాదు వచ్చే పరిస్థితి కనిపిస్తుండడం వల్లే వారి పనితీరుపై కలెక్టర్ సహా ఉన్నతాధికారులు కచ్చితంగా వ్యవహరించాల్సి వస్తోందని అధికారవర్గాల్లో చర్చ సాగుతోంది. పనిచేయని వారిని, తప్పిదాలకు పాల్పడ్డవారిపై చర్యలు తీసుకోవాలే తప్ప అందరినీ ఒకే గాటన కట్టి మొత్తం వ్యవస్థనే అగౌరపరచేలా 844 మంది పంచాయతీ కార్యదర్శుల్లో ఒక్కరికి కూడా ప్రశంసాపత్రం ఇవ్వకపోవడంపై వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సేవకు గుర్తింపు


మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, కలెక్టర్ ఇలాత్రిపాఠి, ఎస్పీ పవార్ నుంచి అవార్డు అందుకుంటున్న అదనపు కలెక్టర్ శ్రీనివాస్


మౌనిక, ఏఎస్పీ, దేవరకొండ


ఆదినారాయణ, ఏఎస్‌వో


సైదులు, ఎస్‌ఐ, టూ టౌన్


కొండల్‌రెడ్డి, సీఐ, శాలిగౌరారం


చింతమళ్ల సత్యనారాయణ, 108


రేణుక, డీపీఆర్‌వో కార్యాలయం


డాక్టర్ పుల్లారావు, నల్లగొండ


డాక్టర్ స్వేత, నల్లగొండ


డాక్టర్ విజయ, నల్లగొండ


రాము, జూనియర్ అసిస్టెంట్


శివరాంరెడ్డి, డీఎస్పీ, నల్లగొండ


భారతమ్మ, హెచ్‌డబ్ల్యూవో


మమత, సీనియర్ అసిస్టెంట్


గణేష్, నాగార్జునసాగర్


గోలి అమరేందర్ రెడ్డి, రెడ్‌క్రాస్


కృష్ణవేణి, ఐసీడీఎస్ పీడీ


ఖలీమొద్దీన్, నల్లగొండ


రామచంద్రయ్య, డీఈవో ఆఫీస్


రవినాయక్, జూనియర్ అసిస్టెంట్


రఫీక్ ఖాన్, సీనియర్ అసిస్టెంట్


షేక్ అహ్మద్, జూనియర్ అసిస్టెంట్
శంకర్, జోనల్ ఇన్‌స్పెక్టర్


శశికళ, డీఎస్‌డీవో


శ్రీనివాసులు, డీపీఆర్‌వో ఆఫీస్



సుకన్య, టీపీవో


రాములు, ఎంఈవో, పెద్దవూర


పవన్‌కుమార్, డీఈవో కార్యాలయం


వెంకటమ్మ, టీచర్, ఎస్ఎల్‌బీసీ


మంత్రి నుంచి అవార్డు అందుకుంటున్న అసిస్టెంట్ ఇంజనీర్ ఎన్.రాజారత్నం

ఆంధ్రజ్యోతి
గరిష్ఠం 30.0
కనిష్ఠం 22.4
ANDHRAJYOTHY

నల్లగొండ
5
శనివారం 16 ఆగస్టు 2025

ప్రాజెక్టుల నీటిమట్టం

ప్రాజెక్టు	పూర్తిస్థాయి	ప్రస్తుతం	ఇన్‌ఫ్లో	అవుట్‌ఫ్లో
	నీటి మట్టం (అడుగులు)		(క్యూసెక్కులు)	
సాగర్ (టీఎంసీలు)	590 (312.0450)	586.90 (304.9865)	1,44,694	1,44,694
మూసీ (టీఎంసీలు)	645 (4.46)	642.20 (3.66)	15,109	15,109
పులిచింతల (టీఎంసీలు)	175 (45.77)	171.750 (40.8658)	1,54,131	1,48,464

చికెన్ ధరలు | లైవ్ : రూ.135 | డ్రెస్ : రూ.200 | స్కిన్‌లెస్ : రూ.230

ఉత్తమ పట్టణంగా తీర్చిదిద్దుతా

మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



వంతెన పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి కోమటిరెడ్డి

నల్లగొండ టౌన్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): నల్లగొండ పట్టణాన్ని ఉత్తమ పట్టణంగా తీర్చిదిద్దుతామని రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. పట్టణంలో రద్దీగా ఉండే రోడ్లపై పాదాచారుల వంతెన ఏర్పాటు చేయడం అందరికీ ఎంతో మేలు చేస్తుందని అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని దేవరకొండ రోడ్‌లో సెయింట్ అల్ఫోన్సస్ పాఠశాల వద్ద రూ.8కోట్ల వ్యయంతో నిర్మించనున్న పాదాచారుల వంతెన పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, సెంట్ అల్ఫోన్సస్ పాఠశాల వద్ద రహదారి ప్రతీ రోజు విద్యార్థులతో రద్దీగా ఉంటుందని, ఇక్కడ రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు ఫుట్ ఓవర్ వంతెనను నిర్మిస్తున్నట్లు తెలిపారు. పట్టణంలో రహదారులతో పాటు, మరుగు కాల్వలు, సీసీ రోడ్లు వంటివి నిర్మిస్తున్నామని, పట్టణాన్ని ఉత్తమ పట్టణంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.

పాదాచారుల వంతెన వల్ల ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఉండడమే గాక, ప్రమాదాలను నివారించవచ్చన్నా రు. పాఠశాల యాజమాన్యం విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలని కోరారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, పాఠశాల ప్రారంభ, ముగింపు సమయంలో ఎక్కువ సందడి ఉంటుందని, వంతెన నిర్మాణంతో ప్రమాదాలు తగ్గుతాయన్నారు. అయితే విద్యార్థులు రోడ్డును దాటేందుకు ప్రయత్నించవద్దన్నారు. పిల్లలకు రోడ్డు భద్రతపై తల్లిదండ్రులు అవగాహన కల్పించాలన్నారు. ఎస్పీ శరత్‌చంద్ర పవార్ మాట్లాడుతూ, నిత్యం 1,000 మంది పిల్లలు వరకు ఈ రోడ్డును దాటడం వంటివి చేస్తున్నారని, ఇది ఎంతో ప్రమాదకరమని గుర్తించి పాదాచారుల వంతెన మంజూరు చేయడం సంతోషమన్నారు. పాదాచారుల వంతెన విద్యార్థుల కేగాక రోడ్డును దాటి వెళ్లే వారికి, ప్రమాదాలు నివారించేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మాజీ కౌన్సిలర్ జూలకంటి శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం





- బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌పై కంకణం కట్టుకున్నాం
- ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేస్తున్నాం
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి
- ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం

గత ప్రభుత్వ పదేళ్ల నిర్లక్ష్యాన్ని సరిదిద్ది నల్లగొండను బంగారుకొండగా మార్చాలనే సంకల్పంతో తనతో పాటు ఎమ్మెల్యేలు, అధికారులు, ఇతర ప్రజాప్రతినిధులంతా సమష్టిగా కృషి చేస్తున్నారని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవంలో ఆయన పాల్గొన్నారు. తొలుత మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి సందేశాన్ని వినిపించారు.

\- (ఆంధ్రజ్యోతి,నల్లగొండ)

దశాబ్దాల తెలంగాణ బిడ్డల ఆకాంక్షలను, మన పోరాటాన్ని అర్థం చేసుకొని సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారన్నారు. ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లోనే అభయహస్తం హామీలను ఒక్కొక్కటిగా అమలు చేయడం ప్రారంభించామన్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్ ఇచ్చేందుకు కంకణంకట్టుకొని అమలు చేశామని, దేశంలో బీసీలకు న్యాయమైన వాటా కోసం మార్గం చూపెట్టిన రాష్ట్రంగా తెలంగాణను నిలుపుతామన్నారు. ప్రభుత్వం మహాలక్ష్మి పథకాన్ని అమలు చేసి ఆడపడుచులు, ట్రాన్స్‌జెండర్లకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం అమలు చేస్తోందన్నారు.

పేదలకు కార్పొరేట్ వైద్యం అందించాలనే లక్ష్యంతో నాడు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని మరింత పకడ్బందీగా అమలు చేస్తున్నామని, రూ.10లక్షల వరకు పరిమితిని పెంచామన్నారు. ఈ పథకం వల్ల జిల్లాలో 32,211మంది పేదలకు చికిత్సలు అందించామన్నారు. అందుకు ప్రభుత్వం 105 కోట్లకు పైగా ఖర్చు చేసిందన్నారు.

ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని పకడ్బందీగా అమలు చేస్తున్నామని, ఏడాదికి నియోజకవర్గానికి 3,500 గృహాల చొప్పున మొత్తం 19,526 ఇళ్లను నిర్మించతలపెట్టామన్నారు. ఇప్పటి వరకు 4,300 ఇళ్ల నిర్మాణాలు పలు దశల్లో ఉన్నాయని, ఇప్పటి వరకు రూ.28.20కోట్లను లబ్ధిదారుల ఖాతాలో జమ చేశామన్నారు.

మహాలక్ష్మి పథకం కింద కేవలం రూ.500కే వంటగ్యాస్ సరఫరా చేసే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తోందని, ఇప్పటి వరకు 2,51,615మంది వినియోగదారులకు 10.896లక్షల గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేశామన్నారు.

జిల్లాలో ఇప్పటి వరకు 65,276 కొత్త రేషన్‌కార్డులను మంజూరు చేశామని, అదనంగా 82,364 యూనిట్లను కొత్తగా చేర్చామన్నారు. గృహజ్యోతి పథకం కింద 200లోపు యూనిట్ల విద్యుత్‌ను ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తోందన్నారు....

- మిగతా 8వ పేజీలో...

ఆస్తులు, ప్రశంసాపత్రాల పంపిణీ

(ఆంధ్రజ్యోతి, నల్లగొండ టౌన్): పరేడ్ గ్రౌండ్‌లో జాతీయ పతాక ఆవిష్కరణ అనంతరం స్వాతంత్ర్య సమరయోధులను మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సన్మానించారు. ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. డీఆర్డీవో ద్వారా స్త్రీనిధి కింద రూ.349కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలను మహిళా సంఘాలకు పంపిణీచేశారు. ఇందిరమ్మ గృహ లబ్ధిదారులకు రూ.3.80కోట్ల చెక్కును అందజేశారు. పరిశ్రమలశాఖ కింద టీప్రైడ్ ద్వారా నలుగురికి రూ.1.48కోట్ల చెక్కును, మెప్మా కింద రూ.12.98కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలను అందజేశారు. పలు శాఖలు ఏర్పాటుచేసిన 12 స్టాళ్లను పరిశీలించారు. శకటాలు, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలను మంత్రి వీక్షించారు. వేడుకల్లో ఎంపీ కుందూరు రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్సీలు శంకర్‌నాయక్, నెల్లికంటి సత్యం, ఎమ్మెల్యేలు వేముల వీరేశం, బత్తుల లక్ష్మారెడ్డి, గ్రంథాలయ సంస్థ జిల్లా అధ్యక్షుడు ఎంఏ.హఫీజ్‌ఖాన్, కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్‌చంద్ర పవార్, అదనపు కలెక్టర్ జే.శ్రీనివాస్, అదనపు ఎస్పీ రమేష్, ఏఎస్పీ మౌనిక, తదితరులు పాల్గొన్నారు.

ఒక్కరికీ దక్కని గౌరవం!

- 844మంది పంచాయతీ కార్యదర్శుల్లో ఒక్కరికీ లభించని ప్రశంసాపత్రం
- 10 మందికిపైగా కార్యదర్శులను సిఫార్సు చేసినా చివరలో తొలగింపు
- తప్పుడు అటెండెన్స్ వివాదం, కలెక్టరేట్ వద్ద ధర్నాలే కారణమా?
- కీలక బాధ్యతల్లో ఉన్న కార్యదర్శుల పనితీరుపై ఉన్నతాధికారుల అసంతృప్తి

నల్లగొండ, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): ప్రభుత్వ శాఖల్లో ఉత్తమ పనితీరు కనబరచిన ఉద్యోగులకు ఏటా స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రశంసాపత్రాలు అందజేస్తుంటారు. దీన్ని ఉద్యోగులు, సిబ్బంది గౌరవంగా భావిస్తుంటారు. అయితే ఈసారి జిల్లాలో పంచాయతీ కార్యదర్శులు ఈ గౌరవానికి దూరమయ్యారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవంలో నాలుగో తరగతి ఉద్యోగుల నుంచి అధికారుల వరకు ప్రశంసాపత్రాలు అందుకోగా, జిల్లాలో కనీసం ఒక్కరికి కూడా ఈ ప్రశంసాపత్రం దక్కకపోవడంపై కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



కలెక్టరేట్ ఎదుట ఆందోళన నిర్వహిస్తున్న పంచాయతీ కార్యదర్శులు (ఫైల్)

ఉద్యోగ నిర్వహణలో పొరపాట్లు దొర్లుతుంటాయని, ఆ నెపంతో మొత్తం వ్యవస్థనే అగౌరవపరిచేలా ప్రశంసాపత్రాలకు దూరంపెట్టడం ఎంతవరకు భావ్యమని కార్యదర్శులు పేర్కొంటున్నారు. ఇటీవల పంచాయతీ కార్యదర్శుల విధి నిర్వహణలో జరిగిన వరుస ఘటనల ప్రభావంతోనే వారిని ప్రశంసాపత్రాలకు దూరంపెట్టినట్టు ఉద్యోగ వర్గాల్లో చర్చ సాగుతోంది. ఉద్యోగులపై పెద్దమనసుతో వ్యవహరించాల్సిన అధికారులు ఇలా కఠిన నిర్ణయాలు తీసుకోవడం బాధ కలిగిస్తోందని పంచాయతీ కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలోని మూడు పంచాయతీరాజ్ డివిజన్ల నుంచి 10మందికిపైగా కార్యదర్శులకు ప్రశంసాపత్రాలు ఇవ్వాలని సిఫార్సు చేసినా, చివరికి ఖరారు చేసిన జాబితాలో ఒక్కరి పేరు కూడా కనిపించకపోవడంతో కార్యదర్శులు ఖంగుతిన్నారు.

తప్పుడు అటెండెన్స్, కలెక్టరేట్ వద్ద ధర్నానే కారణమా

పంచాయతీ కార్యదర్శులకు ఒక్కరికి సైతం ప్రశంసాపత్రం ఇవ్వకపోవడానికి వారి పనితీరుపై, కార్యాచరణలపై కలెక్టర్ ఇలా త్రిపాఠికి ఉన్న అసంతృప్తే కారణమని ఉద్యోగవర్గాల్లో చర్చ సాగుతోంది. ప్రధానంగా ఫేస్ రికగ్నిజేషన్ యాప్, ఇటీవల జరిగిన ధర్నానే కారణమని భావిస్తున్నారు. డిండి మండలంలో ఒక పంచాయతీ కార్యదర్శి ఇందిరమ్మ ఇంటికి అనర్హులను ఎంపికచేశారనే కారణంతో ఆయన్ను కలెక్టర్ సస్పెండ్ చేశారు. ఈ సస్పెన్షన్‌ను ఖండిస్తూ కార్యదర్శుల సంఘం ఆధ్వర్యంలో జూలై 26న కలెక్టరేట్ వద్ద పంచాయతీ కార్యదర్శులు ధర్నా నిర్వహించారు. ఈ ఘటనతో తప్పు చేసిన అధికారులపై చర్యలు తీసుకుంటే ధర్నాలు చేయడమేంటనే అసహనం ఉన్నతాధికారులకు కలిగిందని అంతా భావిస్తున్నారు. అయితే ఇందిరమ్మ ఇళ్ల జాబితాల తయారీలో పంచాయతీ కార్యదర్శుల పాత్ర ఏమీ ఉండదని, క్షేత్రస్థాయి ఇందిరమ్మ కమిటీలు నిర్ణయించిన వారిని, ఎమ్మెల్యేలు, లేదా వారి అనుచరుల ద్వారా వచ్చిన జాబితాల్లో పేర్లను ఎంపికచేయకపోతే వారినుంచి ఒత్తిళ్లుంటాయని, ఇలాంటి పరిస్థితుల్లో ఏ పంచాయతీ కార్యదర్శి కూడా సొంతంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను ఎంపికచేసే సాహసం ఎలా చేయగలరని కార్యదర్శులు ప్రశ్నిస్తున్నారు. ఉద్యోగులకు ఇబ్బందులు, సమస్యలు ఉన్నప్పుడు ధర్నాలు చేయడమనేది ప్రజాస్వామిక నిరసన కార్యక్రమంగా చూడాలే తప్ప ఉన్నతాధికారులను ధిక్కరించినట్లు భావించకూడదని కార్యదర్శుల, ఉద్యోగులు అభిప్రాయపడుతున్నారు. దీంతో పాటు పంచాయతీ కార్యదర్శుల హాజరు కోసం ప్రవేశపెట్టిన ఫేస్‌రికగ్నిజేషన్‌యాప్ అమలులో లోపాలు కూడా వారిపై ఉన్నతాధికారులు సీరియస్‌గా వ్యవహరించడానికి కారణంగా తెలుస్తోంది. ఈ యాప్ ద్వారా కొందరు పంచాయతీ కార్యదర్శులు హాజరుకాకపోయినా, మల్టీ పర్పస్ వర్కర్ల ద్వారా, పాతఫొటోలను అప్‌లోడ్ చేయడం ద్వారా హాజరు నమోదు చేస్తున్నారనే..

- మిగతా 8వ పేజీలో...

సహకార వ్యవస్థను బలోపేతం చేస్తాం

డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి



సీఎం, మంత్రుల చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి

నల్లగొండ, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం మరోసారి పీఏసీఎస్‌లు, డీసీసీబీ పాలకవర్గాలకు పదవీ కాలాన్ని ఆరు నెలలు పొడగిస్తూ ఉత్తర్వులు జారీ చేసినందున, సహకార వ్యవస్థను మరింత బలోపేతం చేస్తామని డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని డీసీసీబీ బ్యాంకు వద్ద ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రుల చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాలకవర్గం గడువును మరోసారి పెంచినందుకు సీఎం రేవంత్‌రెడ్డికి, మంత్రులు తుమ్మల నాగేశ్వర్‌రావు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. రైతుల సంక్షేమం కోసం తమ పాలకవర్గం కృషి చేస్తోందని తెలిపారు. కార్యక్రమంలో డీసీసీబీ వైస్ చైర్మన్ ఏసీరెడ్డి దయాకర్‌రెడ్డి, డైరెక్టర్లు పాశం సంపత్‌రెడ్డి, గుడిపాటి సైదులు, కొండ సైదయ్య, ధనావత్ జయరాం, బంటు శ్రీనివాస్, కందనబోయిన వీరస్వామి, గొల్లగూడ పీఏసీఎస్ చైర్మన్ ఆలకుంట్ల నాగరత్నం రాజు, తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి

ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం



జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందనం చేస్తున్న ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

నల్లగొండ రూరల్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): లౌకిక ప్రజాస్వామ్య దేశంలో అధికారంలో ఉన్న మోదీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసే కుట్రలు చేస్తోందని, రాజ్యాంగాన్ని కాపాడుకునేందుకు మరో పోరాటం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని మగ్దుమ్ భవన్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. కమ్యూనిస్టులు, ప్రజాసామికవాదులు, లౌకికవాదులు, ఏకమై రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. 79 ఏళ్ల స్వాతంత్ర్య దేశంలో నేటికీ పేద ప్రజలకు స్వాతంత్ర్య ఫలాలు అందక, అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నాడు పొరాయి పాలన నుంచి విముక్తి కోసం సీపీఐ విరోచిత పోరాటాలు చేసిందని గుర్తుచేశారు. నేడు రాజకీయంగా, ఆర్థికంగా జరుగుతున్న దోపిడీ నుంచి ప్రజలకు విముక్తి జరగాలన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి జరిగేలా ప్రభుత్వానికి, ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరేలా సీపీఐ అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి, లోడింగి శ్రవణ్‌కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యుడు పబ్బు వీరస్వామి, పట్టణ కార్యదర్శి కేఎస్.రెడ్డి, శాంతి సంఘం జిల్లా కార్యదర్శి యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ఎంపీ రఘువీర్‌రెడ్డి



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీ రఘువీర్‌రెడ్డి

మిర్యాలగూడ, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, ప్రజాపాలనను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని ఎంపీ కుందుకూరు రఘువీర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం సబ్‌కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన జర్నలిస్టులకు ఇళ్లపట్టాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంకర్‌నాయక్, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, సబ్‌కలెక్టర్ నారాయణ్ అమిత్, డీఎస్పీ రాజశేఖర్‌రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం పలు సంక్షేమ పథకాల ద్వారా పేదలను ఆదుకుంటోందని అన్నారు. సన్నబియ్యం పథకం పేదల కడుపు నింపుతోందని అన్నారు. మిర్యాలగూడ అభివృద్ధికి ఎమ్మెల్యే బీఎల్ఆర్, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్ చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. ఎమ్మెల్సీ శంకర్‌నాయక్ మాట్లాడుతూ, పేదల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. అన్ని సంక్షేమ పథకాలను చివరి లబ్ధిదారుడికి చేర్చడమే తమ కర్తవ్యమన్నారు. సబ్‌కలెక్టర్ నారాయణ్ అమిత్ మాట్లాడుతూ, తాను సబ్‌కలెక్టర్‌గా చార్జ్ తీసుకున్న సమయంలో జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య పెండింగ్‌లో ఉందని ఆర్డీవో శ్రీనివాసరావు చెప్పారని అన్నారు. సంవత్సర కాలంలో సమస్యను పరిష్కరించి పట్టాల పంపిణీ చేయడం ఆనందంగా ఉందన్నారు. ఎమ్మెల్యే బీఎల్ఆర్ మాట్లాడుతూ, ఇచ్చిన హామీ ప్రకారం అధికారుల సహకారంతో జర్నలిస్టుల కల నెరవేర్చామన్నారు. ఇంకా అర్హులు ఉంటే మరోసారి పరిశీలించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. అదే విధంగా అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి కాలనీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో నాయకులు నూకల వేణుగోపాల్‌రెడ్డి, చిలుకూరి బాలు, దేశిడి శేఖర్‌రెడ్డి, గంధం రామకృష్ణ, గోదాల జానకిరాంరెడ్డి, తహసీల్దార్ సురేష్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

వేణుగోపాలస్వామి ఆలయంలో మాస కల్యాణం



నార్కట్‌పల్లిలో మాస కల్యాణంలో పాల్గొన్న భక్తులు

నార్కట్‌పల్లి, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని వారిజాల వేణుగోపాల స్వామి దేవాలయంలో శుక్రవారం మాస కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ అనువంశిక అర్చకుడు కారంపూడి కృష్ణమాచార్యుల యాజ్ఞికంలో నిర్వహించిన ఈ వేడుకను తిలకించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. అనంతరం సరసనగండ్ల భాస్కర్, సమత దంపతులు అన్నప్రసాద వితరణ చేశారు. వేడుకల్లో ఆలయ మాజీ చైర్మన్ సామ కొండల్‌రెడ్డి, ఐతరాజు రమేశ్, బండారు రమేశ్, పబ్బతి శేఖర్, దోసపాటి వేణు, రఘు, అమరవాది రాములు, దూదిమెట్ల స్రవంతి, సబిత, పద్మ, పాల్గొన్నారు.



నకిరేకల్‌లో వరలక్ష్మి పూజల్లో పాల్గొన్న మహిళలు

కాళికామాత ఆలయంలో వరలక్ష్మీ పూజలు

(ఆంధ్రజ్యోతి, నకిరేకల్): శ్రావణ శుక్రవారం సందర్భంగా నకిరేకల్‌లోని స్వయంభు కాళికామాత దేవాలయంలో అమ్మవారికి వరలక్ష్మీ పూజ, కుంకుమ పూజలు నిర్వహించారు. మహిళలు, విశ్వహిందుపరిషత్‌కు చెందిన పలువురు పెద్ద సంఖ్యలో పూజల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో దేవాలయ వ్యవస్థాపక అధ్యక్షుడు బ్రహ్మదేవర రవిశంకర్, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు రేపాల సతీష్, పూజారి వేణు చార్యులు శంకర్, సతీష్, అమరేందర్, మన్మధరెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

ఎమ్మెల్యే బాలునాయక్



గంగా హారతిలో భాగంగా పూలు సమర్పిస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్

డిండి, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): రైతు సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. శుక్రవారం డిండి రిజర్వాయర్ వద్ద గంగా హారతి ఇచ్చి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతు కష్టానికి రుణ మాఫీతో ప్రభుత్వం ఊరట ఇచ్చిందని అన్నారు. సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి బీడు భూములకు సాగునీరు అందించేందుకు ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉందన్నారు. అదేవిధంగా చందంపేట, నేరేడుగొమ్ము మండలాల్లోని చెరువులు, కుంటలు నింపేందుకు కామేపల్లి స్టేజీ వద్ద డిండి ప్రాజెక్టు మెయిన్‌కెనాల్ ఎస్కేపింగ్ రెగ్యులేటరీ ద్వారా ఎమ్మెల్యే బాలునాయక్ నీటిని విడుదల చేశారు. మండల కేంద్రంలో తీజ్ ఉత్సవంలో పాల్గొన్నారు. కార్యక్రమాల్లో తహసీల్దార్ శ్రీనివాస్‌గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొంతినేని వెంకటేశ్వరరావు, బాదమోని శ్రీనివాస్‌గౌడ్, మేకల కాశయ్య, వాయిల్లనలయ్య, నాగేశ్వర్‌రావు, రాజేందర్‌రెడ్డి, బూషిపాక వెంకటయ్య, బుచ్చిరెడ్డి, వెంకటరమణ, రుక్మారెడ్డి, విజేందర్‌రెడ్డి, ఎంఏ.కలీం, వర్కింగ్ ఇన్‌స్పెక్టర్ కరుణాకర్, పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

(ఆంధ్రజ్యోతి, చందంపేట): డిండి రిజర్వాయర్ ఓవర్‌ఫ్లో అవుతున్నందున దిగువ ప్రాంతాలైన అచ్చంపేటపట్టి, నక్కలగండితండా, సర్కిల్‌తండాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆర్డీవో రమణారెడ్డి అన్నారు. శుక్రవారం నక్కలగండి రిజర్వాయర్ వద్ద డిండి వరద ప్రవాహాన్ని ఆయన పరిశీలించారు. ఆయన వెంట తహసీల్దార్ శ్రీధర్‌బాబు, ఉన్నారు.

కార్మికుల హక్కులను హరిస్తున్న ప్రభుత్వాలు



సమావేశంలో మాట్లాడుతున్న తుమ్మల వీరారెడ్డి

చిట్యాల, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హరించివేస్తున్నాయని సీఐటీయూ జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి విమర్శించారు. శుక్రవారం చిట్యాలలోని ఐడీయల్ కంపెనీ కార్మికుల జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం 8గంటల పని విధానానికి స్వస్తి చెప్పి 12గంటలు అమలులోకి తేస్తే, రాష్ట్ర ప్రభుత్వం 10గంటల పని విధానం అమలు చేస్తోందన్నారు. కార్మికులు వారి హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యవర్గసభ్యుడు జిట్ట నగేష్, నాయకులు నాగయ్య, నర్సింహ, వెంకటేశం, జంగయ్య, సత్తయ్య, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

దాతల చేయూత అభినందనీయం

నిడమనూరు, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): పాఠశాలకు దాతలు చేయూతనివ్వడం అభినందనీయమని ఎంఈవో లావూరి వెంకన్న అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలకు నిడమనూరుకు చెందిన డాక్టర్ పవిత్రసుజయ్ దంపతులు రూ.23వేలతో సమకూర్చిన ఆర్వో ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించి మాట్లాడారు. పాఠశాలలో తాగునీటి ఇబ్బంది ఉన్నందున ఉపాధ్యాయుడు కర్నాటి శ్రీనుకుమార్ విజ్ఞప్తి మేరకు దాతలు ప్యూరిఫైడ్ అందించారని చెప్పారు.

విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిళ్ల పంపిణీ

దేవరకొండ, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని దేవరకొండ మండలం శేరిపల్లి పెద్దతండా ప్రాథమిక పాఠశాలలో ఆర్కే ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిళ్లు పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్ష, కార్యదర్శులు పున్న రామకృష్ణ, పొట్ట విజయ్‌కుమార్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగంతో అనేక అనర్థాలు జరుగుతాయన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం ఎల్లయ్య, గుండాల వెంకటేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

అందరికీ స్వాతంత్ర్య ఫలాలు

● సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్

● అంతటా మువ్వన్నెల రెపరెపలు



జాతీయ జెండాకు వందనం చేస్తున్న సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్

మిర్యాలగూడ టౌన్, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య ఫలాలు అందరికీ అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు సబ్‌కలెక్టర్ అమిత్ నారాయణ్ అన్నారు. శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆయన కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేసి మాట్లాడారు. పారదర్శకతతో కూడిన పాలన అందిస్తూ అర్హులైన ప్రతీ ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించేందుకు సమష్టిగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ కింద భూములు కోల్పోయిన వారిలో 112 మందికి ఉద్యోగం కల్పించడంతోపాటు ప్రభావిత 262మందికి ఉద్యోగ నియామకాలకోసం ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. పట్టణం మీదుగా పోయే జాతీయ రహదారి విస్తరణలో ఆస్తి కోల్పోయిన 254 మందికి రూ.54 కోట్లు చెల్లించాల్సి ఉండగా, అందులో ఇప్పటివరకు 180 మందికి రూ.37కోట్లు చెల్లించామన్నారు. కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు జూలకంటి రంగారెడ్డి, నల్లమోతు భాస్కర్‌రావు, తిప్పన విజయసింహారెడ్డి జెండా వందనం చేశారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, కాంగ్రెస్ పార్టీ, మునిసిపల్ తదితర కార్యాలయాల్లో ఎమ్మెల్సీ కేతావత్ శంకర్‌నాయక్‌తో కలిసి జెండా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఆవిష్కరించారు.

మిర్యాలగూడలో..

మిర్యాలగూడలోని బీఆర్ఎస్ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు జెండావిష్కరణ చేశారు. కార్యక్రమంలో తిప్పన విజయసింహారెడ్డి, చింతరెడ్డి శ్రీనివాసరెడ్డి, సిద్దార్థ, నాగార్జునాచారి, షోయబ్ పాల్గొన్నారు.

● టీడీపీ కార్యాలయంలో..

నియోజకవర్గ ఇన్‌చార్జి బంటు వెంకటేశ్వర్లు జాతీయ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు వడ్డెబోయిన శ్రీనివాస్, కార్మిక సంఘ రాష్ట్ర నాయకులు ఉప్పలపాటి గోపాలకృష్ణ, అంజిబాబు పాల్గొన్నారు.

● ఆదిత్య ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ మార్తోని అమరేందర్‌రెడ్డి, కట్టా అనిత, బంటు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ లీగల్: మిర్యాలగూడ కోర్టులో స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఐదో అదనపు జిల్లా జడ్జి జి.వేణు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి బి.సుజయ్, ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి పవన్‌కుమార్, డీఎస్పీ రాజశేఖర్‌రాజు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నేతి సత్యనారాయణ, భూపతిరెడ్డి పాల్గొన్నారు.

తిరుమలగిరి(సాగర్): స్వాతంత్ర్య దిన వేడుకలను మండలవ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఇన్‌చార్జి ఎంపీడీవో భిక్షంరాజు, తహసీల్దార్ కార్యాలయంలో ఇన్‌చార్జి తహసీల్దార్ అనిల్‌కుమార్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ వీరశేఖర్, రైతు వేదిక వద్ద గల వ్యవసాయాధికారి కార్యాలయంలో ఏవో హర్షిత, కేజీబీవీలో స్పెషల్ ఆఫీసర్ కవిత, ఎమ్మార్సీతోపాటు స్థానిక జడ్పీహైస్కూల్‌లో ఇన్‌చార్జి ఎంఈవో, హెచ్‌ఎం శ్రీనివాస్, మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ వద్ద పంచాయతీ కార్యదర్శి మధు, జాతీయ నాయకుల విగ్రహాల వద్ద శాగం రాఘవరెడ్డి జాతీయజెండాను ఆవిష్కరించారు.

వేములపల్లి: స్వాతంత్ర్య వేడుకలను మండలవ్యాప్తంగా ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయంపై ఎంపీడీవో దండ జితేందర్‌రెడ్డి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ హేమలత, పీఏసీఎస్ కేంద్రంలో చైర్మన్ జడరాములు యాదవ్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ డి.వెంకటేశ్వర్లు, పీహెచ్‌సీలో వైద్యాధికారి సుచరితలు జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో ఏఈవో నితిన్, ఏపీవో మిరాజొద్దీన్, రావు ఎల్లారెడ్డి, మాలి కాంతారెడ్డి, పుట్ట శ్రీను పాల్గొన్నారు.

హాలియా: హాలియాలో స్వాతంత్ర్య వేడుకలను వైభవంగా నిర్వహించారు. తహసీల్దార్ శాంతీలాల్, ఎంపీడీవో సుజాత, మార్కెట్ యార్డులో చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, హాలియా స్టేషన్ సర్కిల్‌లో సీఐ సతీష్‌రెడ్డి, ఎస్‌ఐ సాయిప్రశాంత్, అగ్రికల్చర్ కార్యాలయంలో ఏడీఏ సరిత, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అధ్యక్షుడు కుందూరు వెంకట్‌రెడ్డి, టీఆర్ఎస్ కార్యాలయంలో అధ్యక్షుడు కూరాకుల వెంకటేశ్వర్లు జెండాను ఎగురవేశారు. హాలియాలో జాతీయ జెండా ప్రదర్శన ఆకట్టుకుంది.

పెద్దవూర: తహసీల్దార్ కార్యాలయం ఎదుట తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఎంపీడీవో ఉమాదేవి, పీఏసీఎస్ ఎదుట చైర్మన్ గుంటుక వెంకట్‌రెడ్డి, జడ్పీ హైస్కూల్‌లో ఎంఈవో తరి రాము, పీహెచ్‌సీలో వైద్యాధికారి నగేష్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ ప్రసాద్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో డీటీ శ్రీదేవి, ఆర్‌ఐ దండ శ్రీనివాస్‌రెడ్డి, మండల పరిషత్ కార్యాలయ సూపరింటెండెంట్ హఫీజ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పబ్బు యాదగిరిగౌడ్, వెంకటయ్య పాల్గొన్నారు.

నాగార్జునసాగర్: స్వాతంత్ర్య వేడుకలను సాగర్‌లో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా బుద్ధవనంలో ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య, బీసీ గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ రవికుమార్, పోలీస్ కార్యాలయంలో సీఐ శ్రీనునాయక్, స్టేషన్‌లో ఎస్‌ఐ ముత్తయ్య, సాగర్ ప్రధాన డ్యాంపై ఎస్‌ఈ మల్లిఖార్జున్‌రావు, డ్యాం ఎస్పీఎఫ్ కార్యాలయంలో ఆర్‌ఐ శ్రీనివాస్, జెన్‌కో ఎస్పీఎఫ్ కార్యాలయంలో ఆర్‌ఐ ప్రతాప్‌నాయుడు, జెన్‌కో కార్యాలయంలో సీఈ మంగేష్ కుమార్ జెండాలను ఎగుర వేశారు.

నిడమనూరు: మండలంలో స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. మున్సిఫ్ కోర్టులో జడ్జి స్వప్న, తహసీల్దార్ కార్యాలయంలో జంగాల కృష్ణయ్య, మండల పరిషత్‌లో ఎంపీడీవో గుర్రం వెంకటేశం, మార్కెట్ కార్యాలయంలో చైర్మన్ అంకతి సత్యం, పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ ఉప్పు సురేష్, సింగిల్ విండోలో చైర్మన్ విరిగినేని అంజయ్య, ఐబీలో డీఈ శివరాత్రి శ్రీనివాస్, ఎంఆర్సీలో ఎంఈవో లావూరి వెంకన్న, ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపాల్ బూరుగు నిర్మల, కేజీబీవీలో ఎస్‌వో పద్మారాణి, పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి నర్సింహాచారి జెండాలు ఎగురవేశారు.





మిర్యాలగూడలో జెండా ఎగురవేస్తున్న జడ్జి వేణు, హాలియాలో జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు



బుద్ధవనంలో జెండా ఆవిష్కరిస్తున్న మల్లేపల్లి లక్ష్మయ్య

దేవరకొండ డివిజన్‌లో..

దేవరకొండ, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య వేడుకలు దేవరకొండ పట్టణంతోపాటు మండలంలోని అన్ని గ్రామాల్లో కన్నుల పండువగా సాగాయి. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాలునాయక్ జెండాను ఎగురవేశారు. ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో రమణారెడ్డి జెండాను ఎగురవేయగా కాంగ్రెస్ కార్యాలయంలో ఎమ్మెల్యే బాలునాయక్, మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టు ప్రాంగణంలో సీనియర్ సివిల్ జడ్జి కె.అనిత, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో డానియెల్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డి, యంకేఆర్ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ రవి, సీపీఐ కార్యాలయంలో పల్లా నర్సింహారెడ్డి, బీజేపీ కార్యాలయంలో సురేష్, వస్కుల సుధాకర్‌తోపాటు వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఎగురవేశారు. ఆర్డీవో కార్యాలయంలో ఆర్‌ఐగా పనిచేస్తున్న ఆర్‌ఐ అయూబ్‌ఖాన్ జిల్లాస్థాయి ఉత్తమ అవార్డు అందుకున్నారు.

కొండమల్లేపల్లి: మండలకేంద్రంతోపాటు మండల పరిధిలోని గ్రామాల్లో శుక్రవారం స్వాతంత్ర్య వేడుకలను నిర్వహించారు. పోలీస్ స్టేషన్‌లో సీఐ నవీన్‌కుమార్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నరేందర్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో బాలరాజురెడ్డి, గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక అధికారి, సహకార వ్యవసాయ సంఘం కార్యాలయంలో పీఏసీఎస్ చైర్మన్ జాతీయ పతాకాలను ఎగురవేశారు. జిల్లాకేంద్రంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎస్పీ శరత్‌చంద్రపవార్ నుంచి కొండమల్లేపల్లి ఎస్‌ఐ అజ్మీరా రమేష్ ఉత్తమ అధికారిగా అవార్డు అందుకోగా, చిన్న అడిశర్లపల్లి గ్రామపరిధిలోని కొండా లక్ష్మణ్ బాపూజీ ఉద్యాన పరిశోధన కేంద్రం సీనియర్ సైంటిస్ట్ సీహెచ్ రాజాగౌడ్ కలెక్టర్ ఇలాత్రిపాఠి నుంచి ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు.

పెద్దఅడిశర్లపల్లి: స్వాతంత్ర్య వేడుకలను అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, స్వచ్ఛంద సంస్థల్లో ఘనంగా నిర్వహించారు. మండలకేంద్రంలో విద్యార్థులు వీధుల్లో ర్యాలీ నిర్వహించి జాతీయ గీతాలను ఆలపించారు.

డిండి: మండలకేంద్రంలో స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ శ్రీనివాసగౌడ్, పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్‌ఐ బాలకృష్ణ, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో వెంకన్న, మోడల్‌స్కూల్ వద్ద ప్రిన్సిపల్ నారాయణరెడ్డి, కేజీబీవీ వద్ద లక్ష్మి, జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల వద్ద తిరుపతయ్య, చైతన్యయూత్, కాంగ్రెస్, బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జాతీయ పతాకాలను ఎగురవేశారు.

నేరేడుగొమ్ము: నేరేడుగొమ్ము మండలంలో స్వాత్రంత్య వేడుకలను నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఉమాదేవి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో వాణి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ నాగేంద్రబాబుతో పాటు అధికారులు జాతీయ జెండాలను ఎగురవేశారు.

చందంపేట: స్వాతంత్ర్య వేడుకలను శుక్రవారం మండలవ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, స్వచ్ఛందసంస్థల్లో నిర్వహించారు. వేడుకల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, నేతలు పాల్గొన్నారు.

చింతపల్లి: జాతీయ పండుగను మండలవ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రమాకాంత్‌శర్మ, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సుజాత, పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ రాంమూర్తి, మాల్ మార్కెట్ యార్డులో చైర్‌పర్సన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి, పీహెచ్‌సీలో మండల వైద్యాధికారి శ్రీదేవి జెండాను ఎగరవేశారు.







దేవరకొండలో జెండాకు వందనం చేస్తున్న బాలు నాయక్, పాల్గొన్న సివిల్ జడ్జి కె.అనిత, డిండిలో జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ శ్రీనివాస్

సాయి ఆలయంలో కుంకుమార్చన

చింతపల్లి, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): చింతపల్లి మండలకేంద్రంలోని షిర్డీ సాయిబాబా దేవాలయంలో శుక్రవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వైభవంగా సౌభాగ్యలక్ష్మి వ్రతం నిర్వహించారు. తొలుత సౌభాగ్యలక్ష్మీదేవీకి పంచామృతాభిషేకంతోపాటు కుంకుమార్చన నిర్వహించారు. అనంతం లక్ష గాజుల కార్యక్రమాన్ని కనుల పండువగా జరిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మంచికంటి ధనుంజయ్య కుటుంబ సభ్యులు, మేకల్లారి నవీన్‌శర్మ, కొమిరిశెట్టి వెంకటయ్య, పూరె కృష్ణయ్య, పుల్లారెడ్డి పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత

ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత కలుగుతుందని మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రమార్ అన్నారు. శుక్రవారం చింతపల్లి మండలంలోని ప్రశాంతిపూరి తండాల్లో బంజారాల ఆరాధ్య దైవం జగదాంబ మాతా, సద్గురు సంత్ సేవలాల్ మహరాజ్ ఆలయ శంకుస్థాపనలో పాల్గొని మాట్లాడారు. భక్తిభావం అలవర్చుకుంటే ముక్తిభావం కలుగుతుందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్రనేత కంకణాల వెంకట్ రెడ్డి, కేతావత్ బిల్యానాయక్, కుంభం శ్రీశైలం గౌడ్, అండేకార్ ఆశోక్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

గంజాయి ముఠా అరెస్ట్

హాలియా, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): హాలియా పరిసరాల్లో గంజాయి విక్రయిస్తున్న ముఠాను అరెస్టు చేసి వారి నుంచి 1.65 కిలోల గంజాయి, బైక్, రూ.2వేల నగదు స్వాధీనం చేసుకున్నట్లు మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్ రాజు తెలిపారు. ఈ మేరకు హాలియాలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలం సిరిగిరిపాడు గ్రామానికి చెందిన వజ్రాల రాజశేఖర్, అనుముల మండలం పంగవానికుంటతండాకు చెందిన కుందాల వేణు, తిరుమలగిరి (సాగర్) మండలం అల్వాల గ్రామానికి చెందిన గురజాల మహేందర్‌లు గంజాయి విక్రయిస్తున్నారు. శుక్రవారం ఉదయం హాలియాలోని అల్వాల ఎక్స్‌రోడ్డులోని పెట్రోల్ బంకు వద్ద తిరుగుతుండగా హాలియా పోలీసులు పట్టుకున్నారు. వారిని విచారించగా వారితోపాటు గడిగంటి అచ్చయ్య, తిరుమలకొండ ఏసుబాబు కూడా ఈ గంజాయి విక్రయిస్తున్నట్లు తెలిపారు. ఈ ఇద్దరు పరారీలో ఉన్నారని డీఎస్పీ తెలిపారు.

దాడిచేసినవారిపై చర్యలు తీసుకోవాలి

డిండి, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): మండలంలోని సింగరాజుపల్లి గ్రామంలో బీఆర్ఎస్ నాయకులపై దాడిచేసిన కాంగ్రెస్ కార్యకర్తలపై కఠిన చర్యలు తీసుకోవాలని దేవరకొండ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శుక్రవారం డిండి మండలంలోని సింగరాజుపల్లి గ్రామ మాజీ సర్పంచ్ పొనుగోటి రవీందర్‌రావు, శ్రీపతి బొడ్డయ్య, సురేందర్‌రావులను ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ కార్యకర్తల్లో అభద్రతాభావాన్ని పెంచేందుకు పన్నిన కుట్రలో భాగంగానే దాడులు చేశారని తెలిపారు. దాడులు ఎన్ని చేసినా బీఆర్ఎస్ పార్టీ రానున్న ఎన్నికల్లో అధికారంలోకి రావడం ఖాయమన్నారు.

పేకాట స్థావరాలపై దాడులు

చింతపల్లి, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): మండలంలోని వింజమూరులో పేకాట స్థావరాలపై పోలీసులు శుక్రవారం దాడులు చేశారు. చింతపల్లి ఎస్‌ఐ రాంమూర్తి తెలిపిన వివరాల ప్రకారం.. చింతపల్లి మండలంలోని వింజమూర్ గ్రామానికి చెందిన ఆరుగురు గుట్టుచప్పుడు కాకుండా పేకాట ఆడుతుండగా, వచ్చిన సమాచారం మేరకు దాడులు చేశారు. దాడుల్లో నిందితులను పట్టుకొని, వారి నుంచి మూడు బైక్‌లు, ఐదు మొబైల్‌లు, రూ.2500 స్వాధీనం చేసుకున్నారు. నలుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

ఒక్కరికీ దక్కని గౌరవం!

(5వపేజీ తరువాయి)

ఫిర్యాదులపై కలెక్టర్ సహా ఉన్నతాధికారులు సీరియస్ అయ్యారు. దాదాపు 59మంది పంచాయతీ కార్యదర్శులు ఈ తప్పిదాలు చేసినట్లు గుర్తించి, వారికి షోకాజ్ నోటీసులు జారీచేశారు. మొత్తం విచారణ పూర్తయ్యాక వీరిపై ఎలాంటి చర్యలు తీసుకుంటారో తేలాల్సి ఉంది. ఈ పరిస్థితుల్లో మొత్తంగా పంచాయతీ కార్యదర్శుల పనితీరుపై కలెక్టర్ తీవ్ర అసంతృప్తిలో ఉండడం వల్లే తాజాగా వారిలో ఎవరికీ ప్రశంసాపత్రాలు ఇవ్వలేదనే చర్చ సాగుతోంది. గ్రామపంచాయతీలకు పాలకవర్గాలు లేకపోవడంతో పంచాయతీల నిర్వహణ కష్టతరంగా మారడం, అదే సమయంలో ప్రభుత్వం నుంచి సర్వేలు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం పరిశీలనలు, తాజాగా పంచాయతీ ఎన్నికల కోసం వార్డుల వారీగా ఓటర్ల జాబితాల తయారీ, అంగన్‌వాడీలకు వచ్చే రేషన్ పరిశీలన వంటి బాధ్యతలు కార్యదర్శులే నిర్వహించాల్సి ఉంటోంది. దీంతో పని ఒత్తిడి కూడా పెరిగిందని కార్యదర్శులు చెబుతుంటే, ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేసే అన్ని పథకాలు, కార్యక్రమాలను క్షేత్రస్థాయిలోకి పారదర్శకంగా తీసుకెళ్లాల్సిన కీలక బాధ్యతలు ఉన్న కార్యదర్శులు తప్పిదాలకు పాల్పడితే మొత్తం ప్రభుత్వానికే అపవాదు వచ్చే పరిస్థితి కనిపిస్తుండడం వల్లే వారి పనితీరుపై కలెక్టర్ సహా ఉన్నతాధికారులు కచ్చితంగా వ్యవహరించాల్సి వస్తోందని అధికారవర్గాల్లో చర్చ సాగుతోంది. పనిచేయని వారిని, తప్పిదాలకు పాల్పడ్డవారిపై చర్యలు తీసుకోవాలే తప్ప అందరినీ ఒకేగాటన కట్టి మొత్తం వ్యవస్థనే అగౌరపరచేలా 844 మంది పంచాయతీ కార్యదర్శుల్లో ఒక్కరికి కూడా ప్రశంసాపత్రం ఇవ్వకపోవడంపై వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నల్లగొండను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం

(5వపేజీ తరువాయి)

ఈ పథకం కింద జిల్లాలో ఇప్పటి వరకు 2,43,175మంది గృహా వినియోగదారులకు లబ్ధి చేకూరిందన్నారు.

● జిల్లాలో విద్యా సంస్థల్లో ఎంబీఏ, ఏకాం, ఇంజనీరింగ్ కోర్సులు విజయవంతంగా నడుస్తున్నాయన్నారు. ప్రపంచ ఔషధరంగంలో రాష్ట్రం మొదటి స్థానంలో నిలుస్తోందన్నారు. 2026-27 విద్యా సంవత్సరం నుంచి బీ ఫార్మసీ, డీఫార్మసీ, ఎల్‌ఎల్‌బీ, ఎల్‌ఎల్‌ఎంకోర్సులను ప్రారంభిస్తామన్నారు.

● ఏఎమ్మార్పీ కాల్వల్లో లైనింగ్ లేకపోవడంతో ఆయకట్టు దిగువ భూములకు సకాలంలో నీరు అందడంలేదని, ఈ సమస్యను పరిష్కరించేందుకు ఎస్‌ఎల్‌బీసీ కాల్వకు 110కిమీల పొడవున లైనింగ్ పనులు చేయడానికి రూ.442కోట్లను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. అదేవిధంగా ఎస్‌ఎల్‌బీసీ కాల్వకు సంబంధించి అన్ని డిస్ట్రిబ్యూటర్ కాల్వ పనులు రూ.300కోట్లతో చేపడతామన్నారు.

● విజయవాడ హైవేపై ఉన్న ప్రమాదాల దృష్ట్యా చౌటుప్పల్, చిట్యాల, పెద్దకాపర్తి, సీతరాంపురం వరకు 17బ్లాక్ స్పాట్‌లలో తాను ఎంపీగా ఉన్నప్పుడు కేంద్ర మంత్రిని అడగ్గానే అండర్ పాస్‌లు, ఫ్లైఓవర్ల నిర్మాణ పనులకు ఆమోదం లభించిందని, పనులు వేగంగా సాగుతున్నాయన్నారు. అదేవిధంగా ఎల్‌బీనగర్ నుంచి మల్కాపూర్ రోడ్డు వరకు ఆరులేన్ల రహదారి పనులు చివరి దశకు చేరాయన్నారు. హైదరబాద్-విజయవాడ రహదారిని ఆరులేన్లుగా విస్తరిస్తామన్నారు.

● రైతుల ఆర్థిక భరోసా కల్పించేందుకు ఎకరానికి రూ.6వేల చొప్పున 5,26,363మంది రైతుల ఖాతాల్లో రూ.716.48కోట్లు జమ చేశామన్నారు. రైతుబీమా పథకం కింద ఇప్పటి వరకు 2,98,103మంది రైతులు పేర్లు నమోదు చేసుకున్నారని తెలిపారు. వ్యవసాయ యాంత్రీకరణ కింద ప్రభుత్వం జిల్లాలో రూ.807.29కోట్ల సబ్సిడీతో 10,475యంత్ర పరికరాలను పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉందన్నారు.

● యాదాద్రి థర్మల్ పవర్‌స్టేషన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయని, ఈ ఏడాది డిసెంబరు నాటికి మిగిలిన మూడు యూనిట్ల నిర్మాణం పూర్తికి కృషి చేస్తామన్నారు. ప్రస్తుతం రోజుకు 38.4మిలియన్ల యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతోందన్నారు.

● నల్లగొండ పట్టణంలో లతీఫ్‌సాహెబ్ గుట్ట, బ్రహ్మంగారి మఠానికి ఘాట్ల రోడ్ల నిర్మాణానికి రూ.140కోట్లు మంజూరయ్యాయని, పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. కలెక్టరేట్‌లో అదనపు గదుల నిర్మాణం కోసం రూ.36కోట్లు మంజూరు చేశామన్నారు.

● జిల్లా పోలీస్ యంత్రాంగం శాంతిభద్రత పరిరక్షణ కోసం మిషన్ పరివర్తన్ కార్యక్రమం చేపట్టిందన్నారు. జిల్లాను గంజాయి రహితంగా మార్చేందుకు, గంజాయి రవాణాను అరికట్టేందుకు చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి గట్టి నిఘా పెట్టిందన్నారు.

సేవకు గుర్తింపు



మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, కలెక్టర్ ఇలాత్రిపాఠి, ఎస్పీ పవార్ నుంచి అవార్డు అందుకుంటున్న అదనపు కలెక్టర్ శ్రీనివాస్



మౌనిక, ఏఎస్పీ, దేవరకొండ



ఆదినారాయణ, ఏఎస్‌వో



సైదులు, ఎస్‌ఐ, టూటౌన్



కొండల్‌రెడ్డి, సీఐ, శాలిగౌరారం



చింతమళ్ల సత్యనారాయణ, 108



రేణుక, డీపీఆర్‌వో కార్యాలయం



డాక్టర్ పుల్లారావు, నల్లగొండ



డాక్టర్ స్వేత, నల్లగొండ



డాక్టర్ విజయ, నల్లగొండ



రాము, జూనియర్ అసిస్టెంట్



శివరాంరెడ్డి, డీఎస్పీ, నల్లగొండ



భారతమ్మ, హెచ్‌డబ్ల్యూవో



మమత, సీనియర్ అసిస్టెంట్



గణేష్, నాగార్జునసాగర్



గోలి అమరేందర్ రెడ్డి, రెడ్‌క్రాస్



కృష్ణవేణి, ఐసీడీఎస్ పీడీ



ఖలీముద్దీన్, నల్లగొండ



రామచంద్రయ్య, డీఈవో ఆఫీస్



రవినాయక్, జూనియర్ అసిస్టెంట్



రఫీక్ ఖాన్, సీనియర్ అసిస్టెంట్




షేక్ అహ్మద్, జూనియర్ అసిస్టెంట్



శంకర్, జోనల్ ఇన్‌స్పెక్టర్



శశికళ, డీఎస్‌డీవో



శ్రీనివాసులు, డీపీఆర్‌వో ఆఫీస్



సుకన్య, టీపీవో



రాములు, ఎంఈవో, పెద్దవూర



పవన్‌కుమార్, డీఈవో కార్యాలయం



వెంకటమ్మ, టీచర్, ఎస్‌ఎల్‌బీసీ



మంత్రి నుంచి అవార్డు అందుకుంటున్న అసిస్టెంట్ ఇంజనీర్ ఎన్.రాజారత్నం